


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శనివారం 21 ఫిబ్రవరి 2026

పేజీలు 12


## శ్రీవారి సేవలో



# పరిమళిస్తున్న పుష్పాలు

ఏడాదికి 2.70 లక్షల కిలోల పుష్పాల వినియోగం

శ్రీవారికి ప్రతిరోజూ 300 కిలోల పుష్పాలతో పుష్ప కైంకర్యం

భక్తి, ప్రకృతి సౌందర్యాల సమ్మేళనంతో 61 ఎకరాల్లో విస్తరించిన టీటీడీ ఉద్యానవనాలు

శ్రీవారి పుష్ప కైంకర్యానికి వెన్నుముకగా టీటీడీ ఉద్యానవన విభాగం.

దాతల సహకారంతో పుష్పోత్పత్తి, ఉద్యానవన సంరక్షణ

**తిరుమల, మేజర్‌న్యూస్:** పురాణాల్లో పుష్ప మండపంగా పిలువబడిన కలియుగ వైకుంఠమైన తిరుమల క్షేత్రంలో శ్రీవారి పుష్ప కైంకర్యానికి విశేష ప్రాధాన్యత ఉంది. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా నభూతో న భవిష్యత్ అన్న చందంగా తిరుమలలో స్వామివారికి అనునిత్యం పుష్పకైంకర్యాలు నిర్వహిస్తుంటారు. అంతటి ప్రాముఖ్యత కలిగిన పుష్ప కైంకర్యాలకు నిర్విఘ్నంగా పుష్పాలను సరఫరా చేస్తూ స్వామివారి పుష్ప కైంకర్యాలకు టీటీడీ ఉద్యానవన విభాగం వెన్నెముకగా నిలుస్తోంది. తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యానవన విభాగం 1991 నుండి తిరుమల, తిరుపతిలోని ఉద్యానవనాల అభివృద్ధి, సంరక్షణతో పాటు శ్రీవారి ఆలయానికి అవసరమైన పుష్పాల సరఫరాలో కీలక పాత్ర పోషిస్తోంది. తిరుమల, తిరుపతిలో కలిపి మొత్తం 61ఎకరాల విస్తీర్ణంలో భక్తి, ప్రకృతి సౌందర్యాల సమ్మేళనంతో టీటీడీ ఉద్యానవనాలు విస్తరించి ఉన్నాయి. ఇందులో 54 ఎకరాలు అలంకార ఉద్యానవనాలు, మిగిలిన 7 ఎకరాలు

మిగతా 8లో

## పురమిత్ర ఫిర్యాదులను వెంటనే పరిష్కరించండి

**కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పురమిత్ర యాప్ ద్వారా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని నగరపాలకసంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. పురమిత్ర యాప్ ద్వారా వచ్చిన పిర్యాదులను శుక్రవారం సాయంత్రం ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, ఆరోగ్య శాఖ అధికారులతో కలసి ప్రకాశం పార్క్, శివశక్తి కళ్యాణ మండపం, తదితర ప్రాంతాలను కమిషనర్ పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలిపేందుకు మునిసిపల్ శాఖ పురమిత్ర యాప్‌ను ప్రవేశపెట్టిందన్నారు. ఈ యాప్ ద్వారా ప్రజల నుండి వచ్చిన సమస్యలను ఆయా విభాగాల అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని తెలిపారు ముఖ్యంగా చెత్తకుప్పలు, డ్రైనేజీ కాలువల మరమ్మతులు, రోడ్లపై గుంతలు, అనధికారిక భవన నిర్మాణాలు వంటి పిర్యాదులు ఎక్కువ వస్తున్నాయని తెలిపారు. ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. స్వర్ణ వార్డులోకార్యదర్శులు హాజరునమోదు, రికార్డులను పరిశీలించారు. కార్యదర్శులు ప్రజలకు

మిగతా 2లో





## నిఘా నేత్రాల నీడలో ఇంటర్ పరీక్షలు

పరీక్షా కేంద్రాల పరిశీలనకు ప్రత్యేక కమిటీ

నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు

విద్యార్థులు మన మిత్ర యాప్ ద్వారా హాల్ టికెట్స్ పొందే సదుపాయం... పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్

డీఐఈఓ రఘుపతి

4 లో

## రాజకీయాల్లో

## చెరగని ముద్ర వేసుకున్న నేదురుమల్లి

**వైసిపి వెంకట వెంకటగిరి సమన్వయకర్త రామ్ కుమార్ రెడ్డి**

**వాకాడు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర, జాతీయ స్థాయి రాజకీయాల్లో నేదురుమల్లి జనార్దన్ రెడ్డి చెరగని ముద్ర అని వైఎస్ఆర్సిపి వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త దివంగత మాజీ ముఖ్యమంత్రి తనయుడు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం వాకాడులో నేదురుమల్లి కళాక్షేత్రంలో జనార్దన్ రెడ్డి 91వ జన్మదినం పురస్కరించుకుని చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఏర్పాటు చేసిన సమావేశంలో రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి ఆశయ సాధనాలకు ఎన్‌బికెఆర్ ఇన్స్టిట్యూట్‌ను యూనివర్సిటీ చేయడమే తన లక్ష్యమన్నారు, రాజకీయంగా తాను ఎంత కష్టపడ్డాడో, దేశమంతటా జనార్ధన్ రెడ్డి పేరు తెలియని వారు ఉండరని, ఆయన చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అంతకుమించి తాను చేసి ఆయనకు మంచి పేరు తీసుకొస్తానన్నారు. తన తండ్రి హైదరాబాద్ సైబరాబాద్‌లోని ఐటీ రంగానికి బీజం వేసింది తన తండ్రేనని అటు కెసిఆర్, టిడిపి పార్టీ నుండి వచ్చి కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రిగా పనిచేస్తున్న రేవంత్ రెడ్డి కూడా నేదురు మల్లి జనార్దన్ రెడ్డి అని చెప్పిన సందర్భాలు ఉన్నాయన్నారు. వాకాడు, వెంకటగిరి ప్రజలు నేదురుమల్లి కుటుంబం మీద ఎంతో ఆదాభిమానాలు

మిగతా 2లో



## కుటుంబ కలహాలతో పోలీస్ కానిస్టేబుల్ మృతి

కుటుంబ కలహాలతో తమిళనాడు రాష్ట్రంకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ గోపీనాథ్ మృతి చెందిన సంఘటన యాదమరి మండలంలో చోటుచేసుకుంది.



2 లో



## పురమిత్ర పిర్యాదులను వెంటనే పరిష్కరించండి

(మొదటిపేజీ తరువాయి)



అందుబాటు లో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించా లని తెలిపారు. పురమిత్ర యాప్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాం సుందర్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. మధు, శిల్ప, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య ఉన్నారు.

## వైసీపీ జిల్లా యువజన విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా కృష్ణారెడ్డి సునీల్ రెడ్డి



**కోట,మేజర్‌న్యూస్ :** వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి ముఖ్య అనుచరుడు కృష్ణారెడ్డి సునీల్ రెడ్డిని వైసీపీ అధిష్టానం నెల్లూరు జిల్లా యువజన విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించింది. పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి నాయకత్వంలో వైసీపీ పార్టీ బలోపేతానికి సునీల్ రెడ్డి చేసిన సేవలను పార్టీ అధిష్టానం గుర్తించి జిల్లా యువజన విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమించడం పట్ల ఆయన అనుచరులు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కృష్ణారెడ్డి సునీల్ రెడ్డి మాట్లాడుతూ పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి నాయకత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు.

## కోట దళితవాడలో డ్రైనేజీ పనుల ప్రారంభం

**కోట, మేజర్ న్యూస్:** గూడూరు శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ చొరవతో కోట గ్రామ పంచాయతీ పరిధిలోని దళితవాడలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా రూ.3 లక్షలతో గ్రామ పంచాయతీ నిధులతో నూతనంగా 100 మీటర్ల మేర నిర్మించనున్న సైడ్ డ్రైనేజీ కాలువ పనులను తెలుగుదేశం పార్టీ నాయ కులు, కోట మాజీ ఎంపీపీ నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి



లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన కొబ్బరి కాయలు కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. సుమారు 25 ఏళ్ల క్రితం కోట మాజీ సర్పంచ్, నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి తండ్రి దివంగత నల్లపరెడ్డి హరనాథ్ రెడ్డి హయాంలో ఈ సైడ్ డ్రైనేజీ కాలువను నిర్మించారు. కాలక్రమేణా ఆ కాలువ పూర్తిగా శిథిలావస్థకు చేరుకొంది.

## బాల్య వివాహాలు నివారణపై అవగహన సదస్సు

**యాదమరి, మేజర్‌న్యూస్:** కె.గొల్లపల్లె హైస్కూల్ ప్లస్ నందు,హెచ్.యం.ఎ.పి.లలిత అధ్యక్షత



బాల్యవివాహాలు నిర్మూలన అవగహన సమావే శం ఒన్.స్టాప్.సెంటర్ అడ్మిన్ చెందు లక్ష్మీ, ఐ.సి.డి.యస్.సూపర్ వైజర్ సరళ కుమారి నిర్వహించినారు. 8, 9, 10 తరగతుల విద్యా ర్థులకు బాల్య వివాహాలు చేసుకుంటే జరిగే నష్టాలు, ఫోక్సో చట్టం గురించి తెలియజేసినారు. బాలికల రక్షణ కోసం1098,అలాగే మహిళ హెల్ప్‌లైన్ 181కి ఉన్నాయన్నారు. ఈకార్యక్రమం ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, కనకాచారి, మధుసూధన్, సుల్తాన్,సైన్స్ టీచర్ ఆషా, విద్యార్థులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో జర్మనీ, రష్యా దేశస్తులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు శుక్రవారం 200 వందల మంది జర్మనీ, రష్యా దేశస్తులు స్వామి అమ్మ వారిని దర్శించుకున్నారు.దర్శనం అనంతరం వారు శ్రీకాళహస్తీశ్వరాలయం విశిష్టతను గూర్చి తెలుసుకున్నారు. శ్రీకాళహస్తీశ్వర ఆల యం అద్భుతమైన శిల్ప సంపదకు నిలయమే కాదు ఎన్నో ప్రత్యేకతలకు నిదర్శనమని ఈ



సందర్భంలో వారు భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు పట్ల ఆసక్తిని కనబరిచారు. తెలుసు కున్నారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో రూ.200 టికెట్ తీసుకొని స్వామి అమ్మవార్లను ప్రత్యేకమైన క్యూలైన్లో వెళ్లి దర్శించుకున్నారు. దర్శనానంతరం వారికి వేద పండితులు ఆశీర్వ చనంతో పాటు తీర్థప్రసాదాలు అందజేశారు.



## డ్రైవర్లకు సన్మానం

**తడ/సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరు పేట ఆర్టీసీడిపో నేషనల్‌మజ్దూర్ యూనిట్ అసోసియే షన్ ఆధ్వర్యంలో సత్యవేడు ఆర్టీసీ డిపోకు చెందిన అక్కరపాక గంగయ్య, వాకాడు డిపోకు చెందిన సిద్దయ్య డ్రైవర్లు సూళ్లూరు పేట ఆర్టీసీ డిపోలో డ్రైవర్లుగా నియమితులైన సందర్భముగా ఘనంగా శాలువాలతో సత్కరించి యూని యన్‌లోకి యూనియన్ ప్రెసిడెంట్ కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వర్కింగ్ ప్రెసిడెంట్ షాజహాన్, చైర్మన్ హెచ్ వెంకటేశ్వర్లు, సెక్రెటరీ శేఖర్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుబ్రహ్మణ్యం, వెంకటయ్య, శంకరయ్య, సూళ్లూరుపేట ఆర్టీసీ డిపో నేషనల్ మజ్దూర్ యూనిట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకున్న నేదురుమల్లి

(మొదటిపేజీ తరువాయి)

చూపిస్తున్నారని వారికి తాను ఎప్పుడూ అండగా భరోసాగా ఉంటానని తెలిపారు, అభివృద్ధి ధ్యేయంగా పనిచేయడమే తన కర్తవ్యం అని, తన తండ్రి చేయాల్సిన పనులు ఏమైనా ఆగి ఉన్న , తెలుసుకొని ఆ అభివృద్ధి పనులు మీద దృష్టి పెట్టడం జరుగుతుంద న్నారు. నేదురుమల్లి జన్మదినానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు రామ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈసీజీ వైసీపీ సభ్యులు కొడవలూరు దామోదర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దువ్వూరు మధుసూదన్ రెడ్డి, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, చిట్టమూరు వైసిపి మండల కన్వీనర్ శ్రీనివాసులు రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు దువ్వూరు విజయభాస్కర్ రెడ్డి, హిమ కుమార్ రెడ్డి, గూడూరు వెంకటేశ్వర్లు రెడ్డి, సుధాకర్ రెడ్డి, పనీల్ రెడ్డి, సర్పంచ్ సిద్ధారెడ్డి మధుసూదన్ రెడ్డి, దువ్వూరు మధుసూదన్ రెడ్డి, దువ్వూరు రమణారెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఏపీ లా సెట్ షెడ్యూల్ విడుదల

**వచ్చేనెల 12 వరకు దరఖాస్తులకు చివరి గడువు**

**మే 4న లాసెట్ ప్రవేశ పరీక్ష**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా విశ్వవిద్యాల యం ఆధ్వర్యంలో 2026 ఏపీ లా సెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించ నున్నట్లు కన్వీనర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆదేశాల మేరకు శుక్రవారం ఏపీ లా సెట్ షెడ్యూల్ ను విడుదల చేసినట్టు తెలియజేశారు. 3, 5 సంవత్సరాల ఎల్ఎల్‌బి, ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాల పరీక్ష ఆన్లైన్ దరఖాస్తుల వివరాలు వెల్లడించారు. పై కోర్సులకు ఫిబ్రవరి 12 నుంచి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఆలస్య రుసుము లేకుండా మార్చి 12వ తేదీ వరకు చివరి అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే1000 అపరాధ రుసుముతో మార్చి 16 వరకు, 2000తో మార్చి 20 వరకు, 4000 తో మార్చ్ 24 వరకు, 10000 తో మార్చి 28 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మార్చి 30 వరకు దరఖాస్తులు సవరణకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 20వ తేదీ పరీక్షలకు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చని, మే 4వ తేదీ పరీక్ష నిర్వహించి 7 తేదీ పరీక్షలకు ప్రాథమికకీ విడుదల చేస్తున్నట్లు తెలియజేశారు. కీపై అభ్యంతరాలు సవరణకు మే 9వ తేదీ వరకు అవకాశం కల్పించారు. మే 18వ తేదీ ఫలితాలు విడుదల చేస్తామన్నారు.ఏపీ లా సెట్ 3,5 సంవత్సరాలు ఎల్.ఎల్.బికి ఓసీలకు 900, బీసీలకు 850, ఎస్సీ ఎస్టీలకు 800, అలాగే ఏపీ పీజీ లా సెట్ ఎల్ఎల్ఎం ఓసీలకు 1000, బీసీలకు 950, ఎస్సీ ఎస్టీలకు 900 దరఖాస్తు రుసుము ప్రకటించారు. అభ్యర్థులందరూ అధికారిక వెబ్సైట్ ద్వారా మాత్రమే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హత ప్రామాణాలు సిలబస్ పరీక్షా విధానం ఇతర వివరాలకు సంబంధించి పూర్తి సమాచారాన్ని https://cets.apsche.ap.gov.in పొందచ్చన్నారు. ఇతర సమాచారం కోసం సంప్రదించవలసిన ఇమెయిల్: helpdeskaplawcet@apsche.org సంప్రదించాలన్నారు.

# బాలాజీ ఫిజియో థెరపీ క్లినిక్ 14వ వార్షికోత్సవం

**కోట, మేజర్‌న్యూస్:** కోట మండలంలో 2013 సంవత్సరం నుండి గత 13 సంవత్సరాలుగా ఫిజియోథెరపీ నందు ఉత్తమ సేవలు అందించి 14వ సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా మా శ్రేయోభిలాషులకు మా మిత్రులకు, కుటుంబ సభ్యులకు, పేషెంట్లకు శుభాకాంక్షలు తెలియ జేశారు.రైతు కుటుంబంలో పుట్టి వైద్య విద్యను అభ్యసించి పేదలకు తన వంతుగా సేవ చేయాలనే దృక్పథంతో కోట పట్టణంలో బాలాజీ ఫిజియోథెరపీ క్లినిక్‌ను ప్రారంభించి నాటి నుండి నేటి వరకు అటువైద్యరంగంలో ఇటు సేవారంగంలో డా.ముత్తుకూరు బాలసుబ్రమణ్యం పయనిస్తున్నారు. వైద్యాన్ని వ్యాపారంగా చేస్తున్న ఈ రోజుల్లో వైద్యరంగంలో కూడా ఎంతోమందికి సేవ చేయొచ్చు అన్న ఆలోచనతో కోట వాకాడు చిట్టమూరు మండలాల ప్రజలకు ఎముకలు కీళ్ల నరాలకు సంబంధించి పక్షవాతం మూతి వంకర ఎటువంటి సమస్యలు ఉన్న అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్యానికి మించి సేవలందించి వారికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది, ఇటు సేవారంగంలో కూడా బాలాజీ ఫిజియోథెరపీ క్లినిక్ వార్షికోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం పట్టణంలో ఉన్న పారిశుద్ధ్య కార్మికులకు పేదలకు తన వద్దకు సాయం అంటూ వచ్చిన ఎంతోమందికి తమ కుటుంబం తరఫున ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుంది.ఎంతో ఖర్చుతో కూడిన వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు తమ క్లినిక్ ద్వారా ఉచితంగా ట్రీట్మెంట్ చేసి దానికి తగినటువంటి మందులు కూడా ఉచితంగా ఇచ్చి వారి కళ్ళల్లో ఆనందాన్ని చూస్తున్న బాలాజీ ఫిజియోథెరపీ క్లినిక్ వైద్యులు ముత్తుకూరు బాలసుబ్రమణ్యం ఇలాంటి సేవాగుణం మంచితనం వైద్య రంగంలో నిరుపేదలకు సేవ చేస్తున్న ఇలాంటి వ్యక్తులు భవిష్యత్తులో ప్రత్యక్ష రాజకీయాల్లో కూడా ముందుకు వచ్చి సేవ చేయాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# కుటుంబ కలహాలతో పోలీస్ కానిస్టేబుల్ మృతి



**యాదమరి, మేజర్‌న్యూస్:** కుటుంబ కలహాలతో తమిళనాడు రాష్ట్రం కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ గోపీనాథ్ మృతి చెందిన సంఘటన యాదమరి మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాలు మేరకు యాదమరి మండలంలో పట్రపల్లి క్రాస్ సమీపంలో రైతు సురేష్‌కు చెందిన వ్యవసాయ బావిలో ఒక వ్యక్తి మృతదేహం తేలియా డుతున్నట్లు, ఈరోజు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుడు వి.గోపీనాథ్ (39), లేట్ వెంకటేశన్ కుమారుడు, తమిళనాడు రాష్ట్రానికి చెందిన వ్యక్తి , తమిళనాడు పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా (బ్యాడ్జి నెంబర్ .481/టిపిటి) పనిచేస్తూ ఆంబూరు తాలూకా పోలీస్ స్టేషన్, తిరుపత్తూరు జిల్లాలో విధులు నిర్వహిస్తున్నాడు. ఇతనికి భార్య దివ్య, 9 సంవత్సరాల కుమారుడు జి.జెనేష్ ఉన్నారు. కుటుంబ విభేదాల కారణంగా భార్య, కుమారుడు వేరుగా నివసిస్తున్నట్లు తెలి సింది. తన కుమారుడు 03.01.2026 సంవత్సరం నుండి విధులకు హాజరు కాలేదని, మృతుడు 17-02-2026 తేదీ ఉదయం 8 నుండి ఇంటి నుండి బయలుదేరి వెళ్లిన తర్వాత కనిపించకుండా పోయినట్లు సమాచారం. కుటుంబ సమస్యల కారణంగా మానసిక ఆందోళనకు గురై గత కొంతకాలంగా విధులకు హాజరు కాకుండా ఉన్నట్లు తెలిసింది. శు క్రవారం ఉదయం బావిలో మృతదేహం కనిపించడంతో అతని తల్లి వి. కస్తూరి సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని తన కుమారుడిదిగా గుర్తించారు. చనిపోయిన గోపీనాథ్ మద్యం తాగిన మత్తులో కానీ లేదా యాక్సిడెంటల్‌గా గాని బావిలో పడి చనిపోయి ఉండవచ్చని, ఈ ఘటనపై యాదమరి పోలీస్ స్టేషన్‌లో, ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు.

## భాజపా జిల్లా నాయకులను కలిసిన వెంకటేశ్వర్లు గౌడ్

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ జిల్లా స్థాయి నాయకులు పలువురుని కిసాన్ మోర్చా తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు, చిట్టమూరు మండలం గునపాడు చెందిన ఎల్లసిరి వెంకటేశ్వర్లు గౌడ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వెంకటేశ్వర్లు గౌడ్ శుక్రవారం జిల్లాఅధ్యక్షులు సామంచి శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కూనాటి నాగరాజులను మర్యాదపూర్వకంగా కలుసుకుని పూలమాలలు, శాలువాలతో సన్మానించి సత్కరించారు. భారతీయ జనతా పార్టీని మండలంలో పటిష్ట పరిచేందుకు క్రియాశీలకంగా, నిర్మాణాత్మకంగా పనిచేయున్నట్లు భాజపా నాయకులకు తెలిపినట్లు తెలిపారు.



## 22న ఎమ్మెల్యే మండల పర్యటన

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** ఈనెల 22వ తేదీన పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి బైరెడ్డిపల్లి మండలంలో పర్యటన చేయనున్నట్లు ఎంపీడీఓ ఉప్పేంద్ర తెలిపారు. ఆదివారం ఉదయం ఎంపీడీఓ కార్యాలయం ఆవరణంలో ఉదయం 9:45 గంటలకు వెలుగు సమాఖ్య వారి ఆధ్వర్యంలో జరుగు సమావేశమునకు హాజరవుతారని ఈ సమావేశమునకు అన్ని శాఖల అధికారులు అన్ని ప్రగతి నివేదికలతో హాజరు కావాలని తెలిపారు.

## వెల్నెస్ సెంటర్‌ను తనిఖీ చేసిన ఎంపీడీఓ

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండలం నెల్లిపూడి పంచాయతీ పరిధిలోని పల్లిపాలెం గ్రామంలో ఉన్న వెల్నెస్ సెంటర్ను ఎంపీడీవో సాయిప్రసాద్ ఆక్స్మికంగా తనిఖీ చేశారు. క్లినిక్ లోని వివరాలను ఏఎన్ఎం నాగమణిని అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ పరిధిలోని వస్తుంటిచేనికి ఎంతమంది వస్తున్నారు, ఎవరెవరికి ఏ వైద్యం అందుతుందని పూర్తిస్థాయిలో వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్‌తో పాటు రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట టిడిపి నాయకుడు ఎంబేటీ పోలయ్య, వైద్య సిబ్బంది ఉన్నారు.



## ఇంటిగ్రేటెడ్ బస్ టెర్మినల్‌కు రాయలవారి పేరు పెట్టాలి

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** తిరుపతిలో నూతనంగా నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ బస్సు టెర్మినల్‌కు రాయలవారి పేరును పెట్టాలని ఉమ్మడి చిత్తూరు జిల్లాకాపునాడు అధ్యక్షుడు సరితా నాగరాజురాయల్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చంద్రగిరిలో, రాయలచెరువు వద్ద రాయలవారి విగ్రహాలను ఏర్పాటు చేయడానికి, అదేవిధంగా రెండు ఎకరాల్లో రాయలవారి ఉద్యానవనానికి స్థలం కేటాయింపు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మాట్లాడారన్నారు. ఎన్నో ఏళ్లుగా కాపునాడు నుండి రాయలవారి విగ్రహ ఏర్పాటుకు అనేక వినతులు ఇస్తూ వచ్చామని, స్పందించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అసెంబ్లీలో రాయలవారి విగ్రహం ఏర్పాటుకు తనవాణిని వినిపించడం పట్ల వర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. అనంతరం బలిజ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ తిరుపతి శాసనసభ్యుడు ఆరణి శ్రీనివాసులు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిల పూర్తి సహకారంతో రాయలసీమకు అభివృద్ధి బాట చూపిన శ్రీకృష్ణదేవరాయల విగ్రహాలను ఏర్పాటు చేసుకుంటామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాపునాడు రాష్ట్ర కార్యదర్శి సోమల సురేష్ రాయల్, రుయా హాస్పిటల్ డైరెక్టర్ బండ్ల లక్ష్మీపతి రాయల్,నరేంద్ర పాల్గొన్నారు.




## మహా సంప్రోక్షణ పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి రేణుకా రెడ్డి

**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు శ్రీ భూనీల కళ్యాణ వెంకటరమణ స్వామి దేవస్థాన మహా సంప్రోక్షణ పూజల్లో పలమనేరు శాసనసభ్యులు అమరనాథ్ రెడ్డి సతీమణి రేణుకారెడ్డి శుక్రవారం పాల్గొన్నారు. ఆలయంలో జరిగిన నూతన విమాన గోపుర రాజగోపుర మహాకుంభాభిషేక, స్వామివారి నవీకరణ జీర్ణోద్ధారణ,అష్ట బంధన పూజల్లో ఆమె పాల్గొన్నారు. స్వామి వారి దర్శన అనంతరం ఆలయ కమిటీ, అర్చకులు ఆమెకు తీర్థ ప్రసాదాలను అందజేసి ఆలయమర్యాదలతో సత్కరించారు. ఈ పూజల్లో బాలాజీ కోఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్.వి.బాలాజీ, సత్యప్రకాష్, శంకర పాల్గొన్నారు.



## శ్యాంసుందర్ రెడ్డికి ఎమ్మెల్యే ఘన నివాళులు

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని బాలిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు గుండాల శ్యామ్ సుందర్ రెడ్డి ఆకస్మికంగా మృతి చెందడంతో శుక్రవారం గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్‌కుమార్ ఆయన భౌతిక దేహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి,ఓదార్చారు. కొంతసేపు కుటుంబ సభ్యులతో మాట్లాడారు, ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి, మోహన్ నాయుడు, పంత్రంగం అరుణ్ కుమార్, అన్నమేటి చంద్రయ్య, కుంచం దయాకర్, రమణయ్య, ఉన్నారు.



## ఎంవి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

**గూడూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వల్లిపేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంవి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శుక్రవారం ఉదయం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండ్ల మధుకర్ శిబిరాన్ని ప్రాంభించారు. కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎంవి రావు ఫౌండేషన్ 18వ వార్షికోత్సవం సందర్భంగా ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముప్పవరపు వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మిల చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజల చేసి ఘనంగా నివాళులర్పించారు. రమేష్ ఐ కేర్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ వి.రమేష్ నేతృత్వంలో కంప్యూటర్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరానికి వల్లిపేడు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ దినేష్ హాజరై పర్యవేక్షించారు. గ్రామ ప్రజలు విశేషంగా హాజరై తమ కంటి సమస్యలను వైద్యుని దృష్టికి తీసుకువచ్చారు. కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం దృష్టి లోపం ఉన్న వారిని గుర్తించి అవసరమైన వాళ్లకు తక్కువ ధరతో కంటి అద్దాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా కంటిలో శుక్లాలు ఉన్న వారికి నెల్లూరులోని వాసన్ ఐ కేర్ నందు ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు ఎంవి.రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం.విజయలక్ష్మి తెలిపారు. ఈ కంటి వైద్య శిబిరంలో వల్లిపేడు గ్రామానికి చెందిన 150మంది ప్రజలు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరై దృష్టి లోపం పరీక్షలు చేయించుకున్నారు. దృష్టి లోపం సమస్యలను గుర్తించిన వారికి నివారణ ఉపాయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బండి మురళి, మాజీ ఎంపీటీసీ సర్పంచ్ బందుల రత్నయ్య, గ్రామ సీనియర్ నాయకుడు నందకుమార్ పాల్గొన్నారు.



## పశువుల షెడ్డు ప్రారంభోత్సవం

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండలం నెల్లిపూడి పంచాయతీ పరిధిలోని వెంకట రెడ్డిపాలెంలో రెండు లక్షల ముప్పై రెండు వేల రూపాయలతో పశువుల షెడ్డును గురువారం మండల టిడిపి కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, సన్నా రెడ్డి విజయ శేఖర్ రెడ్డిలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సంచేశారు. టిడిపి మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రెండు లక్షల, 32వేల రూపాయలతో నిర్మాణంతో పశువుల షెడ్డును నిర్మించారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ సహకారంతో మండలం ఎంతో అభివృద్ధి జరుగుతుందన్నారు, రావిగొండపాలెం నుండి నిడి గుర్తి పంచాయతీ వరకు సుమారు మూడు కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు, అదేవిధంగా మండలంలోని అనేక గ్రామాల్లో సిమెంట్ రోడ్లు కూడా వేస్తున్నామన్నారు. ఈ ప్రారంభోత్స కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, ఎంపీడీవో సాయిప్రసాద్, ఏపీఓ విజయ, ఎంబేటీ. పోలయ్య, మాజీ ఎంపీపీ పల్లాపల్లి వెంకటేశ్వర్లు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది మల్లికార్జున రావు, నాయకులు మహేష్ హరికృష్ణ, రామయ్య తదితరులున్నారు.



## ఆధునీకరణపేరుతో పొట్ట కొట్టద్దు

**గూడూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో విద్యుత్ బస్సుల నిర్వహణ పేరుతో ఆర్టీసిలో సాగుతున్న దురాక్రమణను విరమించు కోవాలని ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆద్వర్యంలో డిపో ఎదుట ఆందోళన నిర్వహించారు. శుక్రవారం ఉదయం ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పినాకిల్ ప్రైవేట్ కంపెనీకి విద్యుత్ బస్సుల పేరిట ఆర్టీసీ స్థలాలను కట్టబెట్టడాని వ్యతిరేకిస్తూ ఆందోళన కార్యక్రమం చేపట్టారు. గూడూరు డిపో వద్ద ఎస్‌డబ్ల్యుఎఫ్ డిపో కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేటు విద్యుత్ బస్సుల వల్ల జరిగే నష్టాలను తెలియజేస్తూ రాష్ట్ర కార్యదర్శి కె శ్రీనివాసులు వివరించారు. ఈ ధర్నాలో డిపో అధ్యక్ష కార్యదర్శులు సహాయ కార్యదర్శి, ప్రచార కార్యదర్శి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## మహాధర్నా పోస్టర్లు ఆవిష్కరణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్యూ) ఆధ్వర్యంలో ఈనెల 27న విజయవాడ ధర్నా చౌక్‌లో జరుగనున్న మహా ధర్నాకు సంబంధించిన పోస్టర్లను ఆ సంఘంనాయకులు ఎస్వీయూ ఎదుట ఆవిష్కరించారు. పీడీఎస్‌ఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు సునీల్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కేవలం రూ.1200కోట్లు ఫీజు బకాయిలు విడుదల చేసి మిగతా బకాయిలను గాలికి వదిలేయడం దారుణమన్నారు. అలాగే ప్రభుత్వ వసతిగృహాల్లో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పట్టించుకోవడం లేదని విమర్శించారు. విద్యారంగసమస్యలు పరిష్కరించాలని విజయవాడలో జరుగు మహాధర్నాలో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ జిల్లాకార్యదర్శి లోకేష్, జిల్లాకార్యవర్గ సభ్యుడు వరప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** విద్యార్థులకు నాణ్యమై విద్యను అందించి వారి తల్లిదండ్రుల ఆశయ సాధనే లక్ష్యంగా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే బాష్యం లక్ష్యమని బాష్యం ఎండీ సాకేత్ రామ్ తెలిపారు. ఆర్సీ రోడ్డు అవిలాలలోని బాష్యం బ్లూమ్స్ సీబీఎస్‌ఈ క్యాంప్ పాఠశాల వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు పూర్వ విద్యార్థిని డాక్టర్ ఎం పావని ముఖ్యఅతిథులు విచ్చేసి మాట్లాడుతూ ఏపీ, తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాలలో బ్లూమ్స్ సీబీఎస్‌ఈ కరికులమం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు కాన్సెప్ట్ బేస్డ్ లెర్నింగ్, భవిష్యత్తు పరీక్షలపైన ప్రధానంగా దృష్టి సారించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతోందన్నారు. లాజికల్ థింగింక్, పర్సనాలిటీడెవలప్మెంట్, నైతిక విలువలు, స్మార్ట్ క్లాస్లూమ్స్, వీక్లీ కాన్సెప్ట్ పరీక్షలు, కల్చరల్, స్పోర్ట్ యాక్టివిటీస్ పాఠశాలలో నిరంతరం కొనసాగుతు న్నాయని తెలిపారు. ఒత్తిడిలేని విద్యను అందించి విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చడంలో బ్యాషం విద్యాసంస్థలకు సాటి మరొక సంస్థ లేదని పూర్వ విద్యార్థి డాక్టర్ పావని కొనియాడారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యప్రదర్శనలు వీక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పూజా శరవణన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వెంకటేశ్వరుని పటాలతో కించపరిచే చర్యలొద్దు

**-కోడూరు బాలసుబ్రమణ్యం**

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాలతో దేవాలయం లాంటి శాసనమండలిలో వైసీపీ నేతలు కించపరిచే చర్యలు రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీసాయని,ఆ దేవుడిని వాడుకుంటూ నీచ రాజకీయాలు చేయడం మంచి పద్ధతి కాదని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కోడూరు బాలసుబ్రమణ్యం అన్నారు.శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కల్తీ నెయ్యి అంశంలో వెన కుండి నడిపించిన వారిపై చర్యలు తీసుకునే క్రమంలో, హెరిటేజ్ కంపెనీని తీసుకువచ్చి దుష్ప్రచారం చేయడం దారుణమన్నారు.దాదాపు 25 టెస్టుల తర్వాత హెరిటేజ్ ఉత్పత్తులు మార్కెట్లోకి విడుదలవుతాయని, ఏనాడైనా హెరిటేజ్ నెయ్యి తిరుమలకు సరఫరా చేయబడిందా అని, దీనిపై వైసీపీ సమాధానం చెప్పాలన్నారు.హిందువులంటే మాజీ సీఎం జగన్ కు నచ్చదా అని ప్రశ్నించారు.వైసిపి నాయకులు మోకాళ్లపై వచ్చి స్వామివారి వద్ద క్షమాపణ కోరుకోవాలని అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు బుల్లెట్ రమణ,విశ్వనాథం, బిజీ.కృష్ణయాదవ్, పెరుమాళ్ మధు, ఖాజా,హేమావతి పాల్గొన్నారు.




## నిఘా నేత్రాల నీడలో ఇంటర్ పరీక్షలు : డిఐఈఓ రఘుపతి

- పరీక్షా కేంద్రాల పరిశీలనకు ప్రత్యేక కమిటీ
- నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు
- విద్యార్థులు మన మిత్ర యాప్ ద్వారా హాల్ టికెట్స్ పొందే సదుపాయం
- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్



**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** సీసీ కెమెరాల నిఘా నీడలో ఇంటర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని డి ఐ ఈ ఓ రఘుపతి తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఐఈఓ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును మలుపు తిప్పే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు అత్యంత ప్రణాళిక బద్ధంగా కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈనెల 23వ తేదీ నుంచి ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సర విద్యార్థులు 29,246 మంది పరీక్షలు వ్రాయునన్నారని, వీరిలో బాలురు 14,894, బాలికలు 14,352 మంది వృత్తి విద్య పరీక్షలు రాసేవారు 3,144 మంది ఉన్నారని, పరీక్షల నిర్వహణ కోసం 50 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో 31 ప్రభుత్వ కళాశాలలు, 19 ప్రైవేట్ కళాశాలలో ఉన్నాయని, పరీక్ష సమయం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులు పరీక్షా కేంద్రానికి అరగంట ముందు చేరుకోవాలని, నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరగదని తెలిపారు. పరీక్షల పర్యవేక్షణలో భాగంగా డిస్టిక్ ఎగ్జామినేషన్ కమిటీ ని నలుగురు సభ్యులతో ఏర్పాటు చేయడం జరిగిందని, వీరిలో డి ఐ ఈ ఓ కన్వీనర్ గా ఉండగా, ఇద్దరు సీనియర్ ప్రిన్సిపల్ స్థాయి వ్యక్తులు దయానంద రాజు, మౌల, ఉండగా సీనియర్ అధ్యాపకులను కమిటీ నెంబర్ లు నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షల నిర్వహణకు 50 మంది చొప్పున ముఖ్య పర్యవేక్షకులు శాఖ అధికారులు, 600 మంది ఇన్విజిలేటర్లు, రెండు ఫ్లైయిన్ స్క్వాడ్స్ ఆరు సిటింగ్స్ కార్డ్స్ 25 మంది కస్టోడియన్లతో నిర్వహణ చర్యలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను అమలు చేయడం జరుగుతుందని, ప్రైవేటు ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థులు హాల్ టికెట్లను తమ కళాశాలలో పొందలేని పరిస్థితులలో మనమిత్ర యాప్ ద్వారా పొందవచ్చని తెలిపారు.

## జగన్ ప్రెస్ మీట్‌లో అన్నీ అవాస్తవాలే

**-మండలిలో వైసీపీ సభ్యుల తీరు దారుణం**
**-నరసింహ యాదవ్ మండిపాటు**



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** నిన్నటి రోజున జగన్ నిర్వహించిన మూడున్నర గంటల ప్రెస్ మీట్‌లో అయన చెప్పినవన్నీ అవాస్తవాలేనని, కళ్ళు ఆర్పకుండా అబద్ధాలు చెప్పడం ఆయనకే చెల్లిందని టిడిపి సీనియర్ నేత,యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ మండిపడ్డారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హెరిటేజ్ డైరీపై జగన్ సొంత పత్రిక సాక్షిలో రోత రాతలు రాయడం,సొంత ఛానల్ సాక్షి టీవీలో తప్పుడు కథనాలను ప్రసారం చేయడం దారుణం అన్నారు.హెరిటేజ్ సంస్థ డైరీని ప్రారంభించిన నాటి నుంచి నేటి వరకు ఉన్నత ప్రమాణాలతో ప్రోడక్టను తయారుచేస్తుందన్నారు. 25 రకాల పరీక్షలను చేసిన తరువాత ప్రజలకు అందుబాటులోకి తెస్తారని అన్నారు.జగన్ తన కుటుంబ నేపథ్యాన్ని వెను తిరిగి చూసుకోవాలన్నారు.అరాచకాలు, అక్రమాలు, దౌర్జన్యాలు, ప్రజాధనాన్ని లూటీ చేయడం లాంటివన్నీ మరచి జగన్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. హెరిటేజ్ సంస్థ అధినేత నారా భువనేశ్వరి కానీ, ఆ కుటుంబం కానీ కష్టపడి నిజాయితీగా సంస్థ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. డైరీ చుట్టుపక్కల గ్రామస్తులకు రక్షిత మంచినీరు (ప్యూరిఫైడ్ వాటర్) ఎన్నో ఏళ్లుగా ఉచితంగా అందిస్తున్నారని గుర్తు చేశారు. తిరుమల లడ్డు తయారీకి ఎక్కువ రేటు పెట్టి నెయ్యి కొనుగోలు చేస్తున్నారని ఆరోపించడం తగదన్నారు.వైసిపి పాలనలో లాగా నెయ్యి కాని నెయ్యిని సరఫరా చేసి కోట్లాదిమంది భక్తుల మనోభావాలను కూటమి ప్రభుత్వం దెబ్బతీయలేదని తెలుసుకోవాలన్నారు. ఎన్నికల్లో ఓడిపోయిన నాటినుండి నేటి వరకు జగన్తో సహా వైసిపి నేతలందరూ శ్రీవారిని కేంద్రంగా చేసుకొని రాజకీయం చేయడం నీచమన్నారు. జగన్ గత ఐదేళ్లలో ముఖ్యమంత్రిగా ఏనాడు ప్రజల సంక్షేమం కోసం పనిచేయలేదని,వ్యవస్థలు అన్నింటినీ నిర్వీర్యం చేశాడని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రవేశపెట్టిన మూడు బడ్జెట్ లు ప్రజా ఆమోదయోగ్యంగా ఉన్నాయన్నారు ఇకనైనా హెరిటేజ్ సంస్థపై రాజకీయ మరకలు అంటించడం వైసిపి వాళ్లు మానుకుంటే మంచిదని హితవు పలికారు.



## మై టిడిపి యాప్ ను సద్వినియోగం చేసుకోవాలి-కిషన్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మై టిడిపి యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గురుసాల కిషన్ చంద్ పిలుపునిచ్చారు. శుక్రవారం గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ సూచనల మేరకు మండలంలోని దేవళంపేటలో తెలుగుదేశం పార్టీ మై టిడిపి యాప్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ చంద్ మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు మై టిడిపి యాప్ ను డౌన్లోడ్ చేసుకొని సమాచారాన్ని తెలుసుకోవచ్చునని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బూత్ కన్వీనర్ దామోదర్ రెడ్డి, టిడిపి నాయకులు వెంకటరమనాయుడు, రావిళ్ల పట్టాభి నాయుడు, సుకుమార్, గ్రామ కమిటీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, బూత్ కన్వీనర్ ముత్తు శెట్టి, భాను ప్రకాష్ శెట్టి, గ్రామ కమిటీ కార్యదర్శి భాస్కర్, బూత్ కన్వీనర్ మురళీమోహన్ రెడ్డి, నాయకులు వెంకటాద్రి, పయని, రాజారెడ్డి, బాలకృష్ణ, కుమార్, యువ నాయకులు పాల్గొన్నారు

## క్యాబ్ డ్రైవర్లు హక్కుల కోసం కృషి - యూనియన్ నేత సిద్ధార్థ గౌడ్

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్యాబ్ డ్రైవర్లు పార్టీలకు అతీతంగా పనిచేస్తున్నారని సంఘం నేత సిద్ధార్థ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలాంటి వారి వద్ద నుంచి గత పాలకులు 20 శాతం పర్సంటేజీలు తీసుకోవడం జరిగిందని, శ్రీకాళహస్తి పట్టణం స్టాండ్ యూనియన్ లో సభ్యత్వం కావాలంటే ఆటో కు 20 రూపాయలు చొప్పున వసూలు చేయడం జరిగిందని, బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తనయుడు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నేడు ఎక్కడ డ్రైవర్లను ఇబ్బంది పెట్టకుండా ఉమ్మడి ప్రభుత్వంలో అందరూ బాగుండాలి అని బాగోగోలు చూసే వ్యక్తి స్థానిక ఎమ్మెల్యే అని ఆంధ్ర, తెలంగాణ డ్రైవర్లు యూనియన్ అధ్యక్షులు ఉసిరికాయల సిద్ధార్థ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ నేతలు ఆంధ్ర నేతలతో కలిసి శ్రీకాళహస్తి స్వామి అమ్మవారి దర్శనం అనంతరం ప్రభుత్వ అతిథి భవనంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు శంకరయ్య సూచనల మేరకు ఆయన మాట్లాడుతూ ఈ ఉమ్మడి ప్రభుత్వంలో సొంత వాహనాలు ఉన్న డ్రైవర్ల అందరికీ ఉమ్మడి ప్రభుత్వం సొంత ఇంటి కల నెరవేరుతుందని పేర్కొన్నారు. అలాగే ఆలయంలో ఆన్లైన్ ద్వారా లక్షల రూపాయలు ఆలయానికి ఆదాయం వస్తుందని గతంలో పాలకులు ఆలయాన్ని అడ్డం పెట్టుకొని పాలన సాగించారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో, సుగీత్, మనోహర్, వెంకటేశ్వర్లు, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.



## తిరుమలలో నకిలీ ఆధార్ కార్డులతో గదుల మోసం కేసులో ముగ్గురు అరెస్ట్

**- నకిలీ ఆధార్ కార్డులు - 6**
**- శామ్ సుంగ్ 2 ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లు స్వాధీనం**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుమలలో భక్తులకు గదులు దొరకకపోవడాన్ని ఆసరాగా చేసుకొని నకిలీ ఆధార్ కార్డులు ఉపయోగించి గదులు పొందుతూ, వాటిని టీటీడీ నిర్ణయించిన ధరలకంటే అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమంగా డబ్బు ఆర్జిస్తున్న ముగ్గురు వ్యక్తులను తిరుమల టు టౌన్ పోలీసులు అరెస్టు చేసారు.ఇటీవల కాలంలో టీటీడీ విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది ఫిర్యాదు మేరకు తిరుమల టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడినది. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపిఎస్., ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు చేపట్టి నిందితులను పట్టుకోవడం జరిగింది. గంగా ప్రసాద్ కేశవరావ్ ఖరోడే (34 ) హింగోలి జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం. వందవాసి దినేష్ (27) బద్వేల్, కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. పత్తిపాటి కిశోర్ కుమార్ (33), ఖమ్మం, తెలంగాణ రాష్ట్రం,ముద్దాయిలు చెడు వ్యసనాలకు బానిసలై సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఆధార్ కార్డులలో ఫోటోలు నంబర్లను మొబైల్ ఫోన్ ద్వారా మార్ఫింగ్ చేసి నకిలీ ఆధార్ కార్డులు తయారు చేసేవారు. ఆ నకిలీ ఆధార్ కార్డులతో సి ఆర్ ఓ కార్యాలయంలో రూ.50/- లేదా రూ.100/- చెల్లించి గదులు పొందేవారు. అనంతరం ఆ గదులను టీటీడీ నిర్ణయించిన ధరలకన్నా అధికంగా, ఒక్కో గదిని సుమారు రూ.1,000/- నుండి రూ.3,000/- వరకు విక్రయించి అక్రమ లాభాలు పొందుతూ జల్సా జీవితానికి అలవాటు పడ్డారు. ఒకే గదిని రెండు లేదా మూడు సార్లు వేర్వేరు భక్తులకు ఇచ్చి మోసం చేసిన ఘటనలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఇటీవల వీరి మోసపూరిత కార్యకలాపాలపై పక్కా సమాచారంతో పోలీసులు టీటీడీ విజిలెన్స్ సిబ్బంది నిఘా ఉంచి, మరిన్ని నకిలీ ఆధార్ కార్డులతో గదులు పొందేందుకు ప్రయత్నిస్తుండగా పోలీస్ టీటీడీ సెక్యూరిటీ సిబ్బంది కలిసి వారిని పట్టుకొని అరెస్టు చేశారు.నకిలీ ఆధార్ కార్డులు 6 శామ్ సుంగ్ కంపెనీకి చెందిన బ్లూ బ్లాక్ రంగుల రెండు ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లు (నకిలీ ఆధార్ కార్డులు తయారీకి ఉపయోగించినవి) ముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించడం జరిగినది.తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులు గదులు పొందుటకు అధికారిక మార్గాలను మాత్రమే అనుసరించాలని, దళారుల మాయలో పడకూడదని తిరుమల పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.

## సీట్లు జిల్లా విద్యార్థులకు కేటాయించాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** టిటిడి విద్యా సంస్థల్లో ఈ ఏడాది నిర్వహించే జూనియర్, డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లలో ఉమ్మడి చిత్తూరు జిల్లా విద్యార్థులకు ప్రాధాన్యత కల్పించి వారికి సీట్లు కేటాయించాలని ఏపీ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రి యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు టిటిడి విద్యా వైద్యం జేఈవో డాక్టర్ ఏ శరత్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుక్రవారం వినతి అందజేశారు. ఈ సందర్భంగా హేమాద్రి యాదవ్ మాట్లాడుతూ టిటిడి ద్వారా నిర్వహిస్తున్న డిగ్రీ, జూనియర్ కళాశాలలో గతంలో ప్రతి ఏడాది నూతనంగా చేపట్టే అడ్మిషన్లలో ఉమ్మడి చిత్తూరు జిల్లా విద్యార్థులకు ప్రాధాన్యత కల్పించవాలన్నారు.అలాగే మిగిలిన సీట్లు రాయలసీమ జిల్లాల విద్యార్థులకు కేటాయించి అందులో మిగిలిన సీట్లను ఇతర ప్రాంతాల వారికి కేటాయించేవారని తెలియజేశారు. స్థానిక విద్యార్థుల సమస్యలను గుర్తించి ఈ సున్నితమైన అంశాన్ని టిటిడి బోర్డు సమావేశంలో చర్చించి ఉమ్మడి చిత్తూరు జిల్లా, రాయలసీమ జిల్లాలకు చెందిన విద్యార్థులకు ప్రాధాన్యత కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు హాస్టల్లో వసతి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జేఈఓకి వినతి ఇచ్చిన వారిలో జిల్లా అధ్యక్షులు గార్లపాటి శ్రీధర్, ఎస్వియూ అధ్యక్షులు ప్రకాష్, విద్యార్థి సంఘాల అధ్యక్షులు రాజశేఖర్ పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థుల టోల్ ఫ్రీ నంబర్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఈనెల 23 వతేదీ సోమవారం నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు హాల్ టికెట్ల విషయంతో పాటు పరీక్షా కేంద్రంలోఎటువంటి సమస్యలు ఉత్పన్నమైనా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ నంబర్కు ఫిర్యాదు చేయాలని ఆర్ఓ జి రాజశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. టోల్ ఫ్రీ నంబర్ 08772237200 అనే నంబర్కు ఫోన్ చేసి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సమస్యలను తెలిపి పరిష్కరించుకోవాలని సూచించారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరండి : గైడ్స్ విద్యార్థుల ర్యాలీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరి సమాజిక సేవకులుగా మారాలని కాసా గార్డన్ వద్ద ఉన్న గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలకు చెందిన గైడ్స్ విద్యార్థినులు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కమీషనర్ టి. రమేష్ బాబు, పాఠశాల గైడ్ కెప్టెన్ కుసుమ కుమారి, యూత్ చైర్మన్ ఎస్ కె అజారుద్దీన్, స్కౌట్ మాస్టర్లు సుబ్రహ్మణ్యం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ రెడ్డి వారి గురవారెడ్డి గ్రంథాలయాల ఆకస్మిక తనిఖీ



**పాకాల, మేజర్ న్యూస్:** పాకాల గ్రంథాలయాన్ని దామల చెరువుజిల్లా గ్రంథాలయ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. పుస్తకాలను పరిశీలించి కాంపిటీటివ్ బుక్స్, రోజువారి పాఠకుల రికార్డులు పరిశీలించి సంతకం చేశారు. రోజుకి గ్రంథాలయానికి ఎంతమంది వస్తారని సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీలైనప్పుడల్లా హై స్కూల్ విద్యార్థులు, జూనియర్ కాలేజీ విద్యార్థులను గ్రంథాలయా నికి వచ్చేటట్లు చూడాలని చెప్పారు. గ్రంథాలయాల అధికారి తాళ్ల రవీంద్రబాబు చైర్మన్ రెడ్డి వారి గురవారెడ్డి వినయ పూర్వకంగా కలసి పాకాల గ్రంథాలయాన్ని గ్రేడ్ -2, ఆఫ్ గ్రేడేషన్ చేయాలని కోరారు. అలాగే పాకాల నిర్ణయానికి కాంపౌండ్ మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా మెంబర్షిప్ గ్రాస్ 1187 మందిని, బుక్స్ గ్రాస్ వన్ 15692 పుస్తకాలు ఉన్నాయని పాకాల మండల నిరుద్యోగులు, విద్యార్థులు అందరూ కూడా విజ్ఞానాన్ని పెంపొందించడం కోసం గ్రంథాలయానికి రావాలని నిత్యం యువత గ్రంథాలయాలు వినియోగించుకోవాలన్నారు.

## వినియోగదారులకు వస్తువులు కొనుగోలుపై అవగాహన అవసరం

**నాయుడుపేట,మేజర్ న్యూస్:** వినియోగదారులకు వస్తువుల కొనుగోళ్లపై అవగాహన అవసరమని నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు అన్నారు. శుక్రవారం ఆయన నాయుడుపేట పోలేరమ్మ ఆలయం వద్ద వినియోగదారుల హక్కుల పరిరక్షణ ఫారం అవగాహన పోస్టర్ ను ఆవిష్కరించారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సందర్భాల్లో వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేసి మోసపోతున్నారని అన్నారు.తక్కువ ధరకే వస్తువులు పై ఆశ పడి నాణ్యత లేని వస్తువులు కొనుగోలు చేయవద్దని సూచించారు. పెట్రోల్ బంకు లో సైతం వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ ఫారం ఉపాధ్యక్షులు యన్ వీవీ కుమార్ డీఎస్పీ చెంచుబాబుకు శాలువాతో సన్మానించి మెమెంట్ అందజేశారు. అనంతరం పోలేరమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నానాబల సుబ్బారావు,ఆకుల కుబేర మణి, రాగి శేషగిరి,మదిరి చిట్టిబాబు, నైనప్పగారి వెంకటేశ్వర్లు,గురునాదం,కృష్ణా రెడ్డి,ముత్యాలయ్య, చిగురాలకు. సురేంద్ర,ప్రసాద్,మురళి, యుగంధర్,సురేష్,జి సోము తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**శాంతిపురం, మేజర్ న్యూస్:** శనివారం అనగా 21.02.2026 తేదీ ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు 220 కేవీ పలమనేరు సబ్‌స్టేషన్‌లో 100 ఎం వి ఏ అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ పి టి ఆర్ పనులు నిర్వహించబడును. ఈ కారణంగా పలమనేరు నియోజకవర్గం మరియు కుప్పం నియోజకవర్గ పరిధిలో (కుప్పం 132 కేవీ మరియు శాంతిపురం 132 కేవీ సబ్‌స్టేషన్ల సహా) (వ్యవసాయానికి సంబంధించిన త్రీఫేస్ సప్లై) విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. అందువల్ల వినియోగదారులు సహకరించాలని కోరుచున్నాము. రెస్కో చైర్మన్ శ్రీ ప్రతాప్ పాలకవర్గ సభ్యులు రెస్కో ఎండి.

# సీఎం సహాయ నిధితో పేదల వైద్యసేవలకు ఆర్థిక భరోసా

**- రూ.35.35 లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** సీఎం సహాయ నిధి పేదల వైద్య సేవలకు ఆర్థిక భరోసా ఇస్తోందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



చెప్పారు. శుక్రవారం చిత్తూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిత్తూరు నియోజకవర్గానికి సంబంధించి 24 మంది లబ్దిదారులకు రూ.35,35,182 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సీఎం సహాయ నిధి ద్వారా పేదలను ఆదుకుంటున్నారని చెప్పారు. వైద్య సేవల కోసం అప్పులు చేయకుండా.. ఆర్థిక సాయం అందిస్తున్నట్లు వివరించారు. చిత్తూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు 201 మందికి రూ.2.23 కోట్లు సాయం అందించినట్లు చెప్పారు. ఉదయం ఎమ్మెల్యే వారి కార్యాలయం ప్రజాదర్బార్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురికి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, జీజీఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు, గుడిపాల ఎంపీపీ గోళ్ల హరి, స్థానిక తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# డీడీ న్యూస్ స్ట్రింగర్ల నియామక గడువు పెంపు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** దూరదర్శన్ న్యూస్ ప్రాంతీయ వార్తా విభాగం, విజయవాడ 2026 సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కోసం వార్తల సేకరణ నిమిత్తం జిల్లా ప్రతినిధుల (స్ట్రింగర్ల) ఎంపానెల్‌మెంట్‌కు దరఖాస్తుల స్వీకరణ గడువు 10 మార్చి, 2026 వరకూ పొడిగించింది. జర్నలిజంలో అనుభవం కలిగిన వారిని నుంచి ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల నుంచి ప్రతినిధులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రాంతీయ వార్త విభాగం, డీడీకే విజయవాడ హెడ్ ఆఫ్ న్యూస్ షఫీ మహమ్మద్, ఐఐఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి నెలలో ఒక ప్రకటన ద్వారా స్ట్రింగర్ల నియామకానికి ఆహ్వానించిన గడువు ఈ నెల 20తో ముగిసింది. అయితే ఈ దరఖాస్తుల స్వీకరణ గడువును మార్చి 10 సాయంత్రం 5 గంటల వరకూ పొడిగించారు. పాత్రికేయ రంగంలో అనుభవం, అభిరుచి ఉన్న ఇతరులు ఈ స్ట్రింగర్ల ఎంపానెల్మెంట్ కు ధరఖాస్తు చేయవచ్చు. ప్రసార భారతి నియమ నిబంధనలు అనుసరించి ఇతర సంస్థల్లో పని చేస్తున్న వ్యక్తులూ కూడా స్ట్రింగర్లుగా ఎంపికైతే దూరదర్శన్ లో కూడా వార్తలు అందించి అదనపు ఉపాధి పొందవచ్చును. ఈ ఎంపానెల్‌మెంట్ ద్వారా జిల్లా స్థాయిలో వార్తలు, ప్రస్తుత వ్యవహారాలు, క్రీడలు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి దూరదర్శన్ న్యూస్‌కు అందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తుదారులు తాము దరఖాస్తు చేస్తున్న జిల్లాలోనే నివసిస్తూ, అక్కడే పనిచేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అర్హులైన అభ్యర్థులు రూ.1,180 ప్రాసెసింగ్ ఫీజుతో కూడిన దరఖాస్తులను దూరదర్శన్ కేంద్రం, విజయవాడలోని ప్రాంతీయ వార్తా విభాగానికి సమర్పించాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ 10 మార్చి, 2026 సాయంత్రం 5 గంటల వరకుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ఎంపానెల్‌మెంట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు, అర్హతలు మరియు దరఖాస్తు విధానం వంటి సమాచారం క్రింది నోటిఫికేషన్‌లో ప్రసార భారతి వెబ్ సైట్లో పొందుపరిచినట్లు వెల్లడించారు.

## రేపు టీడీపీ జిల్లా నూతన కార్యాలయ భూమి పూజ

**- పార్టీ జిల్లా అధ్యక్షులు షణ్ముఖ రెడ్డి**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** చిత్తూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయ భవన నిర్మాణ కొరకు భూమి పూజ కార్యక్రమం ఈ నెల 22వ తేదీ ఆదివారం ఉదయం 10:26గం.లకు శుభలగ్నం నందు చిత్తూరు ఏపీఎస్ఆర్టీసీ బస్టాండు వెనక వైపు గల స్థలం నందు నిర్వహించబడునని చిత్తూరు టీడీపీ పార్లమెంటు అధ్యక్షులు షణ్ముఖ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్ చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా ఇంచార్జ్ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి , జోన్ 4 కోఆర్డినేటర్ , చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు , పార్లమెంట్ పరిధిలోని శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, మాజీ ఎంఎల్ఏ.లు, మాజీ ఎమ్మెల్సీలు హాజరు కానున్నారు.కావున ఈ కార్యక్రమానికి జాతీయ రాష్ట్ర, పార్లమెంటు, నియోజకవర్గ, నగర,పట్టణ, మండల, పంచాయితీ, వార్డ్ పరిధిలో వివిధ హోదాల గల ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు నందమూరి అభిమానులు తప్పకుండా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకాపా సత్యవేడు ఇంచార్జ్ జన్మదిన వేడుకలు



**బి ఎన్ కండ్రిగ, మేజర్ న్యూస్:** బివిన్ కండ్రిగ మండలంలో వైస్సార్సీపీ సత్యవేడు ఇంచార్జ్ నూకతోటి రాజేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మండల అధ్యక్షుడు కె. మణి నాయుడు అధ్యక్షన లో, పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కార్యక్రమం ఘనంగా జరిగింది. నాయకులు రాజేష్ ని అభినందిస్తూ పుష్పార్చనలు చేశారు. మండల నాయకులు ప్రసంగిస్తూ, రాజేష్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఉగ్గుమడి గురునాధం, జిల్లా క్రియాశీలక కార్యదర్శి జొన్నల గోపాల్ రెడ్డి, విభాగం రవి రెడ్డి, అనుబంధ విభాగల నాయకులు జయచంద్ర నాయుడు, దేవదాసు రెడ్డి మాజీ సర్పంచ్ గురవయ్య, రమేష్ నాయుడు, వెంకటకృష్ణయ్య పెంచయ్య, రమణయ్య,రమేష్, శ్రీధర్, పరంధామయ్య, కిరణ్ యాదవ్, వైస్ ఆనంద్,సిద్దేశ్వర్, కారణి వెంకటేష్, విస్సు, పి. వెంకటేష్, తదితురులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీల్లో 23 మందిపై కేసులు నమోదు

**- రూ : 2.53 లక్షల జరిమానా**

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, తిరుపతి ట్రాఫిక్ డీఎస్పీ పర్యవేక్షణలో తిరుపతి నగరంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే ఉద్దేశంతో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 23 మంది వాహనదారులపై కేసులు నమోదు చేయబడినవి. అదేవిధంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన 46 మంది పై కేసులు నమోదు చేయడమైనది. వాహన తనిఖీలలో భాగంగా పట్టుబడిన 23 మంది వాహనదారులను 1వ స్పెషల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టు, తిరుపతి సమక్షంలో హాజరుపరచగా, మద్యం సేవించి వాహనం నడిపినందుకు ప్రతి ఒక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.2,30,000 జరిమానా విధించబడినది. అలాగే ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన 46 మందికి ఒక్కొక్కరికి రూ.500 చొప్పున మొత్తం రూ.23,000 జరిమానా విధించబడినది. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని తిరుపతి జిల్లా పోలీస్ శాఖ మరోసారి విజ్ఞప్తి చేసింది..నియమాలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టంగా తెలిపారు.

## నేడు 2కె,5కె రన్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ సూచనల మేరకు రాష్ట్రస్థాయి చెస్ లీగ్ పోటీలలో భాగంగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్లతో శనివారం 2కే 5కే రన్ నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి శశిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 గంటలకు శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్, ఎస్వీ యూనివర్సిటీ, వెటర్నరీ కళాశాల మీదుగా తిరిగి శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ వరకు జరుగుతుందని తెలిపారు. యోగాంధ్రలో భాగంగా యోగాసనాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే 10 గంటలకు రాష్ట్రస్థాయి చెస్ లీగ్ పోటీలు ప్రారంభమవుతాయన్నారు. అలాగే ఆదివారం ఉదయం 6 గంటలకు సండే ఆన్ సైక్లింగ్ కార్యక్రమాన్ని శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ నుంచి ఎస్వీ యూనివర్సిటీ ఫ్లైఓవర్ సర్వీస్ రోడ్డు వెటర్నరీ కళాశాల గేటు మీదుగా తిరిగి శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ వరకు జరుగుతుందన్నారు. మధ్యాహ్నం చెస్ దిగి పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు పథకాలు బహుమతులు ప్రధానం చేస్తారని తెలియజేశారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

**-సహకరించాలని ప్రజలకు ఇఇ విజ్ఞప్తి**

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:**నూతనంగా నిర్మించబడుతున్న 132/33 కె.వి తూకివాకం విద్యుత్ కేంద్రం యొక్క ఎల్ఐఎల్ఓ పాయింట్ నుండి 132 కెవి రేణిగుంట-చంద్రగిరి డిసి లైన్ అలాగే 132 కెవి రాచగున్నేరి-చంద్రగిరి లైన్ల వరకు ఉన్నటువంటి ఎఎఎసి పాంథర్ కండక్టర్ ను ఎసిఎస్ఎస్ పాంథర్ కండక్టర్ తో భర్తీ చేయడం లాంటి పనులు జరుగుతున్నాయని ఏపీ ట్రాన్స్కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున నేడు (21వ తేదీ శనివారం) చంద్రగిరి,అలిపిరి, తిరుమల,తిరుపతి,పుత్తూరులలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగవచ్చు.కావున ప్రజలు విద్యుత్ సిబ్బందికి సహకరించాల్సిందిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

## బర్డ్ ఫ్లూ పట్ల అప్రమత్తంగా ఉండాలి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** కోళ్ల ఫారాల యజమాన్యులు బర్డ్ ఫ్లూ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని వెదురుకుప్పం ఎంపీడీవో ఎల్ పురుషోత్తం అన్నారు. మండలంలోని పాత గుంట పంచాయతీ గుట్టమీద ఇండ్లు గ్రామంలో గల కోళ్ల ఫారాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కోళ్ల ఫారాల యజమానులతో మాట్లాడుతూ కోళ్లు ఉన్నట్లుండి చనిపోతే సమాచారాన్ని వైద్యులకు అందించాలన్నారు. బర్డ్ ఫ్లూ వ్యాధి వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. కోళ్ల ఫారాల నిర్వాహకులు భాస్కర్ నాయుడు, ఉమా మహేశ్వరి లకు బర్డ్ ఫ్లూ పై సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో పాతగుంట పంచాయతీ అభివృద్ధి అధికారి ధనలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ రిషి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ బేబీ, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

## సంతోష్ కుమార్‌కు డాక్టరేట్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వియూ ప్రాచ్య పరిశోధన సంస్థలో పరిశోధన విద్యార్థి కనమనంబేటి సంతోష్ కుమార్ కు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు సిఈ డాక్టర్ రాజామాణిక్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన అదే విభాగానికి చెందిన ఆచార్య పి.సి.వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో "అముద్రిత తెలుగు శతక సాహిత్య రాతప్రతులు-అధ్యయనం" అనే అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించారు. ఇందుకుగాను సంతోష్ కుమార్ కు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు తెలిపారు. వీరు అనేక జాతీయ అంతర్జాతీయ సదస్సులో పరిశోధన పత్రాలు సమర్పించారు. సంతోష్ కుమార్ కి డాక్టరేట్ డిగ్రీ రావడం పట్ల పలువురు అధ్యాపకులు, పరిశోధకులు అభినందనలు తెలిపారు.



## యువత ఒత్తిడిని అధిగమించాలి

**- కుప్పం రూరల్ సిఐ మల్లేష్ యాదవ్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** ఒత్తిడిని అధిగమించడం ద్వారా యువత మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకుని ఆత్మహత్యలను నివారించవచ్చునని కుప్పం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ యాదవ్ విద్యార్థులకు సూచించారు.కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మానసిక ఆరోగ్యం, ఆత్మహత్యల నివారణ, యాంటి ర్యాగింగ్, రహదారి భద్రత అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రహదారి భద్రత, యాంటీ ర్యాగింగ్ కు సంబంధించి పలు సూచనలు చేశారు. ప్రిన్సిపాల్ ఎల్‌బి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తాగుడు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండటం ద్వారా ఉజ్వలమైన భవిష్యత్తును పొందవచ్చునని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వి.నారాయణమూర్తి యాంటి ర్యాగింగ్, రహదారి భద్రత కు సంబంధించిన వివిధ చట్టాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కే మాధవి, కె నమ్రత,ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి పని దినాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**- ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్**



**తడ, మేజర్ న్యూస్:** గ్రామంలోని ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యంగా నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఉపాధి హామీ డ్వామా పిడి శ్రీనివాస్ ప్రసాద్ పేర్కొన్నారు. తడ మండలంలోని అక్కంపేట గ్రామంలో ఉన్న గ్రద్ద గుంట పంట పొలాలు, కాలువల వద్ద చేపడుతున్న పనులను ఎంపీడీవో శేఖర్ నాయక్ తో కలిసి పరిశీలించి పురోగతిని సమీక్షించారు. తడ మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఈనెల 28వ తేదీ కల్లా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు ఉపాధి హామీ పథకంలో పని చేసిన కూలీలకు పెండింగ్ బకాయిలు ఉంటే వెంటనే చెల్లించాలని 100 రోజుల పని దినాలను పూర్తిస్థాయిలో కల్పించి గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంచాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామీణ పేద కుటుంబాలకు ఉపాధి భద్రత కల్పించడమే కాకుండా చెరువులు , కాలువలు మట్టి పనులు నీటి సంరక్షణ వంటి శాశ్వత ఆస్తుల సృష్టికి దోహదపడుతుందని తెలిపారు. ఈ పథకం ద్వారా గ్రామాల్లో వలసలను తగ్గించడం రైతులకు సాగునీటి సౌకర్యాలు మెరుగుపరచడం కూడా లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద కన్నలికి శాశ్వత తాగునీటి పరిష్కారం చూపిన ఎంపీ మద్దిల

**-ఎంపీ నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్**



తిరుపతి రెవెన్యూ,మేజర్ న్యూస్: తిరుపతి పార్లమెంటు పరిధిలోని శ్రీకాళహస్తి నియోజకవర్గం పెద్ద కన్నలి గ్రామంలో దీర్ఘకాల త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడింది. గ్రామస్థులు, నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి సూచనల మేరకు గ్రామస్తుల దాహార్తిని తీర్చేందుకు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించి, తిరుపతి లోక్‌సభ సభ్యులు మద్దిల గురుమూర్తి ఎంపీ నిధుల నుంచి రూ.7.50 లక్షలు మంజూరు చేశారు. మంజూరైన నిధులతో నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే భవన నిర్మాణం పూర్తి కాగా, ప్రస్తుతం వాటర్ ప్లాంట్ యంత్రాంగం అమరిక పనులు చివరి దశలో ఉన్నాయి. రేపటి లోగా అన్ని పనులు పూర్తి చేసి ఆదివారం ప్లాంటును ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా త్రాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమ గ్రామానికి ఈ వాటర్ ప్లాంట్ వరంగా మారుతుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యను గుర్తించి పరిష్కారానికి కృషి చేసిన బియ్యపు మధుసూదన రెడ్డి, అలాగే వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసిన ఎంపీ మద్దిల గురుమూర్తికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## సోలార్ సమస్యల పరిష్కారం కోసం 1912

**-ఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి**



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని సోలార్ విద్యుత్ వినియోగదారులు సమస్యల పరిష్కారం కోసం టోల్-ఫ్రీ నంబరు: 1912ను సంప్రదించవచ్చని ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోలార్ విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం వినియోగదారులు కాల్ సెంటర్ కి కాల్ చేయడం ద్వారా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.కాల్ సెంటర్లో సోలార్ సంబంధిత ఫిర్యాదులను కూడా నమోదు చేసే సౌకర్యాన్ని నూతనంగా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. వినియోగదారులు ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్ (ఐవిఆర్ఎస్) ద్వారా ఫోన్/మొబైల్ స్క్రీన్ పై 5 అంకెను నొక్కి సోలార్ విద్యుత్ పిర్యాదులను నమోదు చేయవచ్చని తెలిపారు. ఈ ఫిర్యాదు ఆధారంగా నిర్దిష్ట సమయంలోగా సంబంధిత సోలార్ పరికరాల విక్రేత సమస్యను పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందన్నారు.సమస్యను పరిష్కరించిన వెంటనే వినియోగదారునికి ఫీడ్ బ్యాక్ కాల్ చేయబడుతుందని, వినియోగదారుడు ఇచ్చే ఫీడ్ బ్యాక్ కు అనుగుణంగా పిర్యాదును మూసివేయడం/తెరవబడడం జరుగుతుందన్నారు. సంస్థ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు,అన్నమయ్య, కడప,కర్నూలు, నంద్యాల, అనంతపురం,శ్రీ సత్యసాయి జిల్లాల వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో కోరారు.

## కొత్తపేట కూర్మాయపురంలో మురుగు కాలువల శుభ్రీకరణ



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపేట కూర్మాయపురం ప్రాంతంలో మురుగు పేరుకుపోయిన కాలువలను 11వ క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మున్సిపల్ కమిషనర్ సిబ్బందిని పంపించి శుక్రవారం క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ సిబ్బంది, కాలువలను పూర్తిగా శుభ్రపరిచారు. పనులు పూర్తయిన తర్వాత ప్రదేశం శుభ్రంగా మారడంతో నీటి ప్రవాహం సజావుగా సాగుతోంది. స్థానికుల సౌకర్యంఈ ప్రాంతంలో చాలా కాలం మురుగు కారణంగా దుర్వాసనలు, కలుషితాలు ఎదురవుతూ వచ్చాయి. కాలువలు శుభ్రం కావడంతో నివాసులకు ఇబ్బందులు తగ్గాయి. మున్సిపాలిటీ సిబ్బంది వేగంగా చర్య తీసుకోవడం, మున్సిపల్ కమిషనర్ స్పందనకు స్థానికులు స్వాగతం పలికారు.స్వచ్ఛతా కార్యక్రమాలుకుప్పం మున్సిపాలిటీ స్వచ్ఛతా కార్యక్రమాల్లో భాగంగా ఇలాంటి శుభ్రీకరణ పనులు విస్తృతంగా చేపట్టుతోంది. క్లస్టర్ స్థాయిలో ఫిర్యాదులు స్వయంగా పరిష్కరించడం వల్ల ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారమవుతున్నాయి. ఇటీవలి కాలంలో మున్సిపాలిటీ అభివృద్ధి, స్వచ్ఛతలో మంచి పురోగతి సాధిస్తోంది. ఈ సందర్భంగా కూర్మాయపురం ప్రజల తరఫున మున్సిపల్ కమిషనర్ కి 11వ క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్ , స్థానికులు ధన్యవాదాలు తెలియజేసారు.

## రైతులు ఫార్మర్ రిజిస్టర్ నెంబర్ నమోదు చేసుకోవాలి

**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** మండలంలోని రైతులు ఫార్మర్ రిజిస్టర్ నెంబర్ ను తప్పని సరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని శ్రావణి తెలిపారు. గురువారం రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా రైతులకు ఫార్మర్ రిజిస్టర్ నెంబర్ నమోదు ప్రక్రియపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఇంకా 812 మంది రైతులు మాత్రమే ఫార్మర్ రిజిస్టర్ నెంబర్ ను నమోదు చేసుకోలేదని తెలిపారు. కావున మిగిలిన రైతులు త్వరితగతిన తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.ఫార్మర్ రిజిస్టర్ నెంబర్ నమోదు చేసుకోవడం ద్వారా పంట బీమా, పీఎం కిసాన్ యోజన, అన్నదాత సుఖీభవ పథకం, పంట నష్టపరిహారం, వ్యవసాయ యాంత్రిక పరికరాలపై రాయితీలు వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా పొందవచ్చని అన్నారు.



## రైతు ఈ పంట నమోదు చేయించుకోవాలి

**- జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మండలం చల్లపాలెం గ్రామంలో ఈ పంట నమోదు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ను జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రం సిబ్బందిచే నమోదు ఈ పంట, ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రంలో మద్దతు ధరలకు విక్రయించాలంటే తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకొని, ఈ-కెవైసి ను ఫిబ్రవరి 25 వతేదీ లోగా చేయించుకోవాలని తెలిపారు. ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ప్రతి మనిషికి ఆధార్ కార్డు ఎంత ప్రాముఖ్యమో అదేవిధంగా ప్రతి రైతు కూడా ఫార్మర్ రిజిస్ట్రేషన్ అంతే ప్రాముఖ్యమైనది. త్వరలో ప్రభుత్వం నుండి రైతులకు కార్డు కూడా అందజేస్తుందని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోనని రైతులు ప్రభుత్వ పథకాలైన పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకానికి అనర్హులవుతారన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వారికి ప్రభుత్వ పథకాలు వర్తించవని స్పష్టంగా తెలియజేశారు. ప్రతి రైతు తమ గ్రామానికి చెందిన రైతు సేవా కేంద్రంలో ఉన్న వ్యవసాయ సిబ్బంది వద్దకు తమ ఆధార్ కార్డు, పట్టదారు పాసు పుస్తకము తో పాటు ఆధార్ కార్డు కు అనుసంధానమైన ఫోన్ తీసుకొని వెళ్ళి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ కు ఈ నెల 28 వ తారీఖు ఆఖరి గడువు అని తెలియజేశారు. ప్రతి రైతు తమ ఫోన్ లో ఏపీ ఏఐఎంఎస్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఈ.రమేష్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సురేంద్ర రెడ్డి రైతు సేవా కేంద్రం సిబ్బంది భాగ్యలక్ష్మి రైతులు పార్థ సారథి రెడ్డి, గోవింద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈ-ఆటోను ప్రారంభించిన ఎంపీడీఓ

**తడ, మేజర్ న్యూస్:** తడ మండలంలోని పెరియావట్టు గ్రామ పంచాయతీలో డోర్ టు డోర్ చెత్త సేకరణ కోసం కొత్త ఈ -ఆటోను శుక్రవారం ఎంపీడీవో శేఖర్ నాయక్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆశయాల సాధన కోసం గ్రామ పంచాయతీలు పనిచేయాలని 100% శాతం పారిశుద్యం కార్యక్రమాలు చేపట్టాలని, పంచాయతీలలో ఎక్కడ చెత్త దిబ్బలు ఉండకూడదు అని ఎంపీడీఓ సర్పంచ్ కీ, పంచాయతీ కార్యదర్శి కి సూచించడం జరిగింది. గ్రామ పంచాయతీ 15వ ఆర్థిక కమిషన్ నిధుల నుండి 2 లక్షలురూపాయలు ఖర్చు చేసినందులకు సర్పంచ్ ని మరియు పంచాయతీ కార్యదర్శి ని ఎంపీడీవో శేఖర్ నాయక్ అభినందించారు. మండలం లోని మిగతా పంచాయతీలు కూడా ఈ - ఆటోలు కొనుగోలు చేయాలనీ ఎంపీడీఓ కోరారు.



# శ్రీవారి సేవలో పరిమళిస్తున్న పుష్పాలు

(మొదటిపేజీ తరువాయి)

పుష్పోత్పత్తి తోటలుగా వినియోగంలో ఉన్నాయి. తిరుమలలో ఏడాదికి దాదాపు 450కు పైగా ఉత్సవాలు, వైదిక కార్యక్రమాలు నిర్వహించబడుతున్న నేపథ్యంలో, పుష్పాల అవసరం భారీస్థాయిలో ఉంటుంది. శ్రీవారి ఆలయం, ఉప ఆలయాలకు సంవత్సరానికి సుమారు 2.60లక్షల నుంచి 2.70 లక్షల కిలోల పుష్పాలు అవసరమవుతుండగా, ప్రతిరోజూ నిత్య ధూపదీప నైవేద్యాలకు సగటున 300కిలోల పుష్పాలు వినియోగిస్తున్నారు. తిరుపతిలోని స్థానిక ఆలయాలు, బయటి దేవాలయాల అవసరాలకు అదనంగా సంవత్సరానికి సుమారు 3లక్షల కిలోల పుష్పాలు సరఫరా అవుతున్నాయి. ఈ





నేపథ్యంలో దేశ, విదేశాల నుండి పుష్పాలను సేకరించడంతో పాటు ఎప్పటికప్పుడు పుష్పాలను సరఫరా చేసేందుకు శ్రీవారి పుష్ప కైంకర్యంలో టీటీడీ ఉద్యానవన విభాగం విశేష కృషి చేస్తోంది.బ్యాంకాక్, మలేషియా, ఇంగ్లాండ్, అమెరికా వంటిదేశాల నుండి కూడా నాణ్యమైన పుష్పాలను సేకరిస్తూ టీటీడీ ఉద్యానవన విభాగం స్వామివారి కైంకర్యాలకు పుష్పాలను సరఫరా చేస్తోంది. ప్రతి ఏడాది కార్తీకమాసంలో వచ్చే శ్రీవారి జన్మ నక్షత్రమైన శ్రవణ నక్షత్రం రోజున నిర్వహించే పుష్పయాగ మహోత్సవానికి 16 నుండి 18 రకాల పుష్పాలు, 6 రకాల పత్రాలను సేకరించడం జరుగుతోంది. ఆరోజున స్వామివారికి ప్రతిరోజూ సమర్పించే అన్ని రకాల పుష్పాలు, పత్రాలను దాదాపు 10 టన్నులు సేకరించి పుష్ప కైంకర్యం చేసేందుకు టీటీడీ ఉద్యానవన విభాగం కీలక పాత్ర పోషిస్తోంది.టీటీడీ మూడు మార్గాల్లో పుష్పాలను సమకూర్చుకుంటోంది. టీటీడీ సొంత పుష్ప తోటలు, భక్తుల విరాళాలు మరియు రిజిస్టర్డ్ రైతు సంఘాల ద్వారా కొనుగోలు చేసి పుష్పాల సరఫరా నిర్వహిస్తున్నారు. ఇదే విధంగా, తిరుమల, తిరుపతి పరిసరాల్లోని అలంకార ఉద్యానవనాలు, సర్కిళ్ల సంరక్షణలో దాతల పాత్ర విశేషంగా ఉంది. మొత్తం 20ప్రాంతాల్లో దాతల సహకారంతో ఉద్యానవనాల సంరక్షణ జరుగుతుండగా, ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో మరో 16 ప్రాంతాల్లో ప్రత్యక్షంగా నిర్వహణ చేపడుతున్నారు. గీతోపదేశంపార్క్, నామాల పార్క్, గరుడసర్కిల్, లేపాక్షిసర్కిల్, శ్రీవారి పుష్ప ఉద్యానవనం వంటి ప్రాంతాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. టీటీడీ ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రకృతి అందాలతో కూడిన ఉద్యానవనాలను పరిరక్షిస్తూ, భక్తులకు ఆహ్లాదకరమైన అనుభూతిని అందిస్తూ టీటీడీ ఉద్యానవన విభాగం ఆదర్శంగా నిలుస్తోంది.










# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కైలాసగిరి ప్రదక్షిణం

**పోటెత్తిన భక్తజనం**

**కార్యక్రమానికి హాజరు కాని కొంతమంది పాలకమండలి సభ్యులు**

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా గురువారం వైభవంగా నిర్వహించిన కైలాసగిరి ప్రదక్షిణంనకు గతంలో ఎప్పుడూ లేని విధంగా భక్తులు హాజరయ్యారు. 75 వేలు మంది వరకు భక్తులు ఈ ఏడాది కైలాసగిరి ప్రదక్షిణలో పాల్గొన్నారని అంచనా వేస్తున్నారు. ఈ ఉత్సవాలల్లో భక్తుల సేవలో పాలక మండలి సభ్యులు కొంతమంది పాల్గొనకపోవడం చర్చనీయాంశంగా మారింది. స్వామి, అమ్మవార్ల వాహన సేవల్లో కూడా కనిపించకుండా పోయారు. ప్రధానంగా కైలాసగిరి ప్రదక్షిణకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ గిరిప్రదక్షిణ ద్వారా ఆదిదంపతులు కళ్యాణ మహోత్సవానికి విచ్చేసి పెళ్లిని దిగ్విజయంగా జరిపించిన సకల దేవగణాలకు, ఋషులు, మునులకు వీడ్కోలు పలకడం అనవాయితీగా వస్తోంది. దాని కోసం ప్రధాన ఆలయం నుంచి ఉమామహేశ్వరులు పట్టణ మాడవీధులు గుండా గిరిప్రదక్షిణకు బయలుదేరుతారు. స్వామి, అమ్మవార్ల వెంట వేలాది తరలివచ్చే భక్తజనం ఈ సారి అమాంతం పెరిగిపోయింది. దారిపొడవునా ఎటుచూసినా నిండిన భక్తజనంతో భక్తి చిందులేసింది. హరనామస్మరణలతో కైలాసగిరి మార్గం మార్మోగిపోయింది. కానీ పర్యవేక్షించి భక్తుల సేవలో తరలించాల్సిన పాలక మండలి సభ్యుల అచూకీ మాత్రం కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది. కనీసం ఆలయంలో గిరిప్రదక్షిణకు బయలుదేరే ముందు స్వామి, అమ్మవార్లకు అలంకార మండపంలో జరిగిన పూజాది కార్యక్రమాల్లో కూడా మండలి సభ్యుల హాజరు లేదు. ఒకరిద్దరు తప్ప మిగిలిన వారు అసలు కనిపించ లేదు. తర్వాత గిరి ప్రదక్షిణలో ఆ ఒకరిద్దరు కూడా లేరనే చెప్పాలి. కనీసం అంజూరు మండపం వద్ద కూడా వారి అచూకీ లేదు. ఇక్కడ స్వామి, అమ్మవార్ల మోతగాళ్లు, ఉభయదారులు, భక్తులకు నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో ప్రతియేటా మండలి సభ్యులు తమ సేవలు అందించే వారు. కానీ ఈ సారి అందుకు భిన్నంగా పరిస్థితి నెలకొంది. ఆలయం నుంచి గిరిప్రదక్షిణ ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి బొజ్జల రిషితరెడ్డి స్వామి, అమ్మవార్లను అనుసరిస్తూ అంజూరు మండపం చేరుకున్నారు. ఈవో బాపిరెడ్డి, అధికారులతో కలిసి స్వయంగా అన్నదాన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. తర్వాత ఇక్కడి నుంచి ఎదురుసేవా మండపం అక్కడి నుంచి ఆలయానికి దేవుళ్లు చేరుకునే వరకు ఆమె అనుసరిస్తూ గిరిప్రదక్షిణ పూర్తి చేశారు. మధ్యమధ్యలో భక్తుల సేవలో తరించారు. అయితే మండలి సభ్యులు మాత్రం సంప్రదాయాలకు భిన్నంగా వ్యవహరించి ఆలయ అతిథిగృహాల్లో తమ బంధుమిత్ర పరివారంతో గడపడం పట్ల భక్తులు వివిధ నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. కొంతమంది పాలకమండలి సభ్యులు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి రోజు బహిరంగంగా పార్టీలు తిప్పుతూ కనిపించారు. పోలీసులతో అధికారులతో వ్యాఖ్యలు చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు గుంపులు గుంపులుగా బయట ప్రాంతం వారిని టికెట్లు లేకుండా దర్శనాలు చేయించారు. వారి వ్యవహార శైలిపై కొంతమంది స్థానిక ఎమ్మెల్యే, ఈఓలకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.





# మార్చి 9న అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పాట్లపై జేఈఓ సమీక్ష

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** టిటిడి ఆధ్వర్యంలో మార్చి 9వ తేదీన నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పాట్లపై తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో గల మీటింగ్ హాల్లో జెఈఓ (విద్య, ఆరోగ్యం) డా.ఏ.శరత్ సమీక్ష నిర్వహించారు. జేఈఓ మాట్లాడుతూ, ఈ ఏడాది మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, ఇందుకోసం టిటిడి మహిళా అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన ఆర్గనైజింగ్ కమిటీ, స్పీకర్స్ కమిటీ, పర్చేజ్ కమిటీ, కల్చరల్ కమిటీ, ఇన్విటేషన్ కమిటీ, ఫుడ్ కమిటీల విధులు, బాధ్యతలను తెలియజేశారు. వివిధ రంగాల్లో నిపుణులైన వారిని ఉపన్యాసకులుగా ఆహ్వానించాలని సూచిం చారు. టిటిడి మహిళాఉద్యోగులకు అందించే పద్మావతి అవార్డులు ఈ ఏడాది మరిన్ని పెంచాలని, ఇందుకోసం నైపుణ్యం, ప్రతిభ ఆధారంగా అర్హులైన అన్ని తరగతుల ఉద్యోగులను ఎంపిక చేయాలని అన్నారు. శ్రీపద్మావతి అమ్మవారి వేద ఆశీర్వచ నంతో మహిళా దినోత్సవాన్ని ప్రారంభించాలని, శ్రీ పద్మావతి వైభవం నృత్యకార్యక్రమంతో ముగించాలని చెప్పారు. ఈ సమీక్షలో సంక్షేమ విభాగం డెప్యూటీ ఈవో ఆనంద రాజు, మహిళా అధికారులు, మహిళా ఉద్యోగుల సంఘం నాయకులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.



# సుగుణమ్మను కలసిన వేశాలమ్మ ఆలయ చైర్మన్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలోని ప్రముఖ ఆలయమైన శ్రీ వేశాలమ్మ ఆలయపాలకమండలి చైర్మన్‌గా కె.జగదీష్ నియమించడంతో ఆయన టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మను కలసి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి స్వగృహంలో సుగుణమ్మను కలిసి జగదీష్ కృతజ్ఞతలు తెలపడంతో ఆమె శాలువతో జగదీష్ ను సత్కరించి అభినందనలు తెలిపారు. అమ్మవారి ఆలయ దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు దృష్టి సారించాలని ఆమె సూచించారు. సుగుణమ్మను కలిసిన వారిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర నేత బీజే కృష్ణ యాదవ్, నగర బీసీసెల్ అధ్యక్షులు మేడికుర్తి విశ్వనాథం పార్టీ నాయకులు ఉన్నారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# తుడా పరోధిలో చెరువుల అనుసంధానం కోసం అంతర్జాతీయ సంస్థ సహకారం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి హామీ మేరకు తిరుపతి నగరాన్ని సరస్సుల నగరంగా మార్చడం కోసం తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి,



కెఎఫ్‌డబ్ల్యు, ఐసిఎల్ఐ, కెఎఫ్‌డబ్ల్యు, అభివృద్ధి బ్యాంకు ఐసిఎల్ఈఐ సౌత్ ఏషియా దక్షిణ ఆసియా శాఖ వంటి అంతర్జాతీయ శాఖలతో జరిపిన చర్చలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. ఇందులో భాగంగా తుడా వైస్ చైర్మన్ ఆర్. గోవిందరావు సూచనల మేరకు తూడా కార్యదర్శి యన్ బి. శ్రీకాంత్ బాబు, తుడా కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న కె ఎఫ్ డబ్ల్యు సీనియర్ సెక్టార్ స్పెషలిస్ట్ కిరణ్ కుమార్ అవధానుల్లా, మాట్లాడుతూ భారత మరియు జర్మనీ దేశాల అభివృద్ధి ప్రణాళికల భాగంగా స్థిరమైన పట్టణాభివృద్ధి అంశం క్రింద కె ఎఫ్ డబ్ల్యు, జర్మన్ డెవలప్మెంట్ బ్యాంక్, సహకరిస్తుందని తెలిపారు. తిరుపతి పరిసర ప్రాంతాల్లోని 20 చెరువులను గుర్తించి చెరువులన్నిటిని అనుసంధానించడంతో పాటు వర్షపు నీటిని డ్రైనేజీ కాలువలను ఒక క్రమ పద్ధతిలో ప్రవేశం పెట్టి అభివృద్ధి పరిచి నిపుణుల సహకారంతో సుందరీకరణ చేయడం కోసం వివరణాత్మక ప్రాజెక్టు రిపోర్ట్ తొలిదశలో తయారు చేయడం జరుగుతుంది తెలియజేశారు. ఈ హైడ్రాలికల్ సర్వే వివిధ నిపుణుల సహకారంతో ప్రాజెక్ట్ రిపోర్టును తయారు చేస్తామని ఐసిఎల్ఈఐ సంస్థ డైరెక్టర్ జనరల్ ఈ.ముని కుమార్, డైరెక్టర్ సౌమ్య, చతుర్వేదుల, తెలిపారు. రిటైర్డ్ నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ పి. సుబ్బారావు, మాట్లాడుతూ వాన నీటి సంరక్షణకు చర్యల కోసం ఐఐటి నిపుణుల సహకారం తీసుకొని ఆధునిక పద్ధతులను పాటించాలన్నారు. స్వర్ణముఖి నది తీరాన ప్రక్షాళన చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. మున్సిపల్ కార్పొరేషన్ ఐఐటి ప్రొఫెసర్లు కృష్ణ ప్రభువు, రోషన్లు, పాల్గొని సూచనలు ఇచ్చారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎస్సీ శ్యాంసుందర్, ఇరిగేషన్ ఈఈలు , గిరి ప్రసాద్, శివారెడ్డి, ప్రస్తుతం తమ శాఖల ద్వారా నీటి సంరక్షణ చర్యలను మురుగునీటిపారుదల వ్యవస్థలను వివరించారు. ఈ టీము రానున్న మూడు రోజులు అన్ని చెరువులను స్వయంగా సందర్శించి ప్రాథమిక సర్వే నిర్వహిస్తారని తుడా ఎస్సీ కె. రవీంద్ర, తెలిపారు.



# ఛలో విజయవాడ కార్యక్రమం విజయవంతం చేయండి- ఎస్టియు పిలుపు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎన్నికలలో భాగంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర ఎస్టీయూ శాఖ ఇచ్చిన సూచనల మేరకు దశల వారి నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఈ కార్యక్రమంలో భాగంగా ఈనెల 25వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు జిల్లా ఎస్టీయూ శాఖ అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నగరంలోని స్థానిక ఎస్టియు కార్యాలయంలో ఎస్ టి యు నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షుడు మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు కోరుతూ ఎస్టియు రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు దశల వారి పోరాటం లో భాగంగా జనవరి 30వ తేదీ అన్ని మండల కేంద్రాల్లో తహసిల్దార్లకు మేనిఫెస్టో హామీలు అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించామని, రెండవ దశలో పోరాటంలో భాగంగా చిత్తూరు జిల్లా కేంద్రంలో గాంధీ బొమ్మ దగ్గర చిత్తూరు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలివచ్చిన ఉపాధ్యాయులతో ధర్నా నిర్వహించామని ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నుండి నిర్దిష్టమైన హామీ లభించకపోవడంతో ఫిబ్రవరి 25వ తేదీన చలో విజయవాడ కార్యక్రమం చేపట్టి విజయవాడ అలంకార్ సెంటర్లోని ధర్నా కేంద్రం వద్ద రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి పెద్ద ఎత్తున ఎస్ టియు సంఘం నాయకులు ఉపాధ్యాయులు తరలి వెళ్లి ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. 11వ పిఆర్సి గడువు పూర్తయి 30 నెలలు గడిచిన 12వ పిఆర్సి కమిటీని ఏర్పాటు చేయకపోవడం రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల లో తీవ్ర ఆందోళన నెలకొని ఉన్నదని తెలియజేశారు. వెంటనే 12 వ పిఆర్సి కమిషన్కు చైర్ పర్సన్ నియమించి 30 శాతం తగ్గకుండా మధ్యంతర భృతి(ఐఆర్) మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్టియు రాష్ట్ర సీనియర్ నాయకులు గంటామోహన్ మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని



రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వ మెమో 57 మేరకు 2004 సెప్టెంబర్‌కు మునుపు నోటిఫికేషన్ ద్వారా నియమింపబడిన 2003 డిఎస్సి ఉపాధ్యాయులు పోలీసులు ఇతర విభాగాలలో నియమించబడిన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని సత్వరం అమలు చేయాలి అని, పెండింగ్ లో ఉన్న నాలుగు డి.ఎలను వెంటనే మంజూరు చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించవలసిన ఆర్థిక బకాయిలు సుమారు 35 వేల కోట్ల రూపాయలు కొండలా పేరుకుపోయాయని దశలవారీగా ఆర్థిక బకాయిలు చెల్లించాలని, రిటైర్ అయిన ఉద్యోగులకు 2024 ఆగస్టు మాసం నుంచి గ్రాట్యుటీ, సరెండర్ లీవ్ నగదు చెల్లించడం లేదని, వివిధ అవసరాల నిమిత్తం పొదుపు చేసుకున్న పిఎఫ్, ఏపీజిఎల్ఐ సొమ్ములు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు చిత్తూరు డివిజన్ కన్వీనర్లు ఢిల్లీ ప్రకాష్, ప్రహసిత్, మహిళా కన్వీనర్ రాధాకుమారి మరియు సంఘ నాయకులు చంద్రన్, లక్ష్మీపతి, సుబ్రహ్మణ్యం పిళ్ళై, గుణశేఖరన్,జగదీశ్వర్, మధు బాబు, కిషోర్ కుమార్ రెడ్డి, ప్రకాష్, కోదండయ్య, జీవనేశ్వర్ నాయుడు, నరసింహులు శెట్టి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యలు పట్టని టిటిడి అధికారులు

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** టీటీడీలోని కార్మికుల సమస్యల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని టీటీడీ సర్వీస్ ఆర్గనైజేషన్ ఫెడరేషన్ (టిఎస్టియుసి)




చైర్మన్ జెవి. నరసింహమూర్తి మండిపడ్డారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో యూనియన్ ఆఫీసు ఉన్న ప్రదేశం అభివృద్ధి పనుల రీత్యా ఆఫీసు బదిలీ ఇవ్వకుండా నిలిపివేశారని అన్నారు.ప్రస్తుతం అక్రమ బదిలీలు జరిగాయని, లైసెన్స్ పోర్టర్ల ఉపాధి కోసం టిటిడి బోర్డు నిర్ణయం తీసుకోమని ఇచ్చిన కోర్టు ఉత్తర్వులు సైతం ఉద్దేశపూర్వకంగా నిలిపివేయడం బాధాకరమన్నారు. లడ్డు కార్మికులను అక్రమంగా నిలిపివేశారని,ఉపాధి ఇవ్వకుండా చట్టాలను నీరు గార్చారని మండిపడ్డారు. కార్మికులకు వేధింపులు, ఇళ్ల స్థలాల అభివృద్ధిలో జాప్యం, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమస్యలపై టీటీడీ అధికారులు తప్పుడు సమాధానాలు ఇస్తూ గత ప్రభుత్వ నాయకుల కనుసన్నలలో పనిచేస్తున్నారని ఆరోపించారు.సరి చేసుకోమని నోటీసులు ఇచ్చినా వారి తీరులో ఏమాత్రం మార్పు రాలేదని అన్నారు.ప్రస్తుతం ఉన్నటువంటి ఈవో కొత్తగా వచ్చినందున,సంక్షేమ అధికారి సెలవుపై ఉన్నందున,కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తాము తలపెట్టిన శాంతియుత రిలే నిరాహార దీక్షలను మార్చి 16వ తేదీకి వాయిదా వేయడం జరిగిందన్నారు.ఆ రోజు నుండి జరిగే అన్ని పరిణామాలకు టీటీడీ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.15 రోజుల్లో యూనియన్ అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించని ఎడల మార్చి 16 నుండి రిలే నిరాహార దీక్షలు చేయడం తధ్యమన్నారు. సమావేశంలో టీటీడీ సర్వీస్ ఆర్గనైజేషన్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్.జి సేతుపతి, కార్యదర్శి చెన్నకేశవులు, ఎం.బాబు,కేశవరెడ్డి పాల్గొన్నారు.

# స్థానికులకు లైసెన్సులు దక్క కూడదనే..నిబంధనల మార్పు

**తిరుమలలో హోటళ్ళ కేటాయింపులో పారదర్శకత లేదు**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందారపు మురళి**

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:**

తిరుమలలో హోటళ్ల లైసెన్సులు మంజూరు లో స్థానికులు ఎవరినీ అర్హులుగా గుర్తించకూడదనే ఒక ధోరణితో టీటీడీ నిబంధనలను మార్చి, పొందుపరిచిన నిబంధనలు పాటించని వారిని అక్రమ పద్ధతిలో ఎంపిక చేయడం జరిగిందని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందారపు మురళి డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్ నందు జరిగిన మీడియా సమావేశంలో సిపిఎం నేతలు టి.సుబ్రమణ్యం, వేణుగోపాల్ తో కలిసి ఆయన మాట్లాడుతూ..ఈ అక్రమ పద్ధతిలో లైసెన్సులు దక్కించుకున్న 5 బిగ్ క్యాంటీన్లు,5 జనతా క్యాంటీన్లు నేటికీ ఉపయోగంలోకి రాకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తమవారికి హోటల్లను కట్టబెట్టాలనే కుట్రతో ఆన్ లైన్ టెండర్ల విధానాన్ని రద్దుచేసి.. ఆఫ్ లైన్ ద్వారా తాము అనుకున్న వారికి కేటాయించుకున్నారని మండిపడ్డారు.పెద్ద పెద్ద సంస్థలు టీటీడీ హోటళ్ల టెండర్ల



ప్రక్రియలో పాల్గొన్నారని, అయితే 31 మందిని అర్హులుగా ప్రకటించిన అధికారులు,26 మందిని అనర్హులుగా ప్రకటించి,మిగిలిన 5 మందిని అర్హులుగా చూపి వారికి డిప్ పద్ధతిలో కేటాయించడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు.దీనిపై కొందరు కోర్టును ఆశ్రయించడంతో గడిచిన ఎనిమిది నెలల కాలంగా ఈ హోటల్లు ప్రారంభం కాలేదని,తద్వారా టిటిడికి 20 కోట్ల రూపాయల వరకు నష్టం వచ్చిందని అన్నారు.టీటీడీ నిబంధనలకు విరుద్ధంగా తిరుమలలో టీటీడీ కేటాయించిన స్థలానికి మించి ఆక్రమించి అక్రమ నిర్మాణాలు జరిగాయని,దీనిని స్వయంగా టిటిడి ఇంజనీరింగ్,రెవిన్యూ విభాగాల అధికారులు స్వయంగా పరిశీలించిన దాఖలాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఎంపిక కాబడిన హోటళ్లకు బినామీగా టిటిడి ఉన్నతాధికారి మిత్రులొకరు,టిటిడి బోర్డు బంధువు కూడా ఉన్నారని ఆరోపించారు.పెద్ద పేరున్న సంస్థల పేరిట లైసెన్సు పొందిన వారికి టీటీడీ పొందుపరిచిన అర్హతలు లేవని, అటువంటి వారికి ఈ హోటల్ల టెండర్ ప్రక్రియలో హోటళ్ల కేటాయింపు జరిగిందన్నారు. స్థానికులు అర్హత సాధించకపోవడానికి ఉన్న కారణాలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ చేసి ప్రజలకు చెప్పాలన్నారు.ఈ టెండర్ ప్రక్రియను రద్దుచేసి రీ-టెండర్లు పిలిచి ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇక సన్నిధానం బిగ్ క్యాంటీన్ వ్యవహారంలో టీటీడీ నష్టపోతున్న కానీ ఆ బిగ్ క్యాంటీన్ నిర్వాహకులపై ఎనలేని ప్రేమను ఎందుకు చూపిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. సన్నిధానం బిగ్ క్యాంటీన్ నిర్వాహకులు టీటీడీ నిబంధనలను పూర్తిగా అతిక్రమించి టిటిడి కేటాయించిన స్థలానికి ఆనుకుని ఉన్న భూభాగాన్ని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టడం, ఎన్నో ఏళ్ల నాటి చరిత్ర కలిగిన వృక్షాలను తొలగించారని,వీరి లైసెన్సును రద్దు చేయాలని టిటిడి అధికారులు ధర్మకర్తల మండలికి చేసిన సిఫార్సులకు గత ఏడాది అక్టోబర్ 28వ తేదీన టిటిడి బోర్డు రిజల్యూషన్ నెంబర్ 473లో టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు సన్నిధానం బిగ్ క్యాంటీన్ నిర్వాహకులపై అమితమైన ప్రేమ చూపుతూ ఇలా చేయకండి మీరు బకాయి ఉన్న 3.25 కోట్ల రూపాయలు టీటీడీ నిబంధనల ప్రకారం చెల్లించాలని చెప్పి సున్నితంగా పరిష్కారం చూపారని, టీటీడీకి ఇంత నష్టం జరుగుతుంటే కాపలా కుక్కలుగా ప్రకటించుకున్న వారు టీటీడీ బోర్డులో ఉంటూ ఎందుకు ప్రశ్నించలేదన్నారు. పైగా సన్నిధానం బిగ్ క్యాంటీన్ టీటీడీకి ఉన్న బకాయిలకు సంబంధించి, ముఖ్యమంత్రి నుండి లేక వచ్చిందని, అధికారులు సన్నిధానం బిగ్ క్యాంటీన్ నిర్వాహకులకు వేసిన అపరాధ రుసుమును చెల్లించనవసరం లేకుండా టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడు టీటీడీకి నష్టం వస్తోందని తెలిసినా సన్నిధానం బిగ్ క్యాంటీన్ వారికే మద్దతు ఇచ్చారని, దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించి తగిన విచారణ జరపాలన్నారు. టీటీడీకి సంబంధించి తాను పారదర్శకంగా వ్యవహరిస్తానని, టీటీడీ నుండి ఒక రూపాయి కూడా ఆశించబోనుని ప్రగల్బాలు పలికే బి ఆర్ నాయుడు ఇన్ని లక్షల రూపాయలు టీటీడీకి నష్టం వచ్చింది అని అధికారులు చెప్పినా కూడా ఎవరి మెప్పుకోసం సన్నిధానం బిగ్ క్యాంటీన్ వారికి చైర్మన్ వత్తాసుగా నిలుస్తున్నారో దీనిపై ప్రభుత్వం విచారణ చేపట్టాలన్నారు. టీటీడీ అంటే అంత ఎంత అని మాట్లాడే సీఎం చంద్రబాబు, హోటళ్ల టెండర్ ప్రక్రియలో జరిగిన అక్రమాలపై, సన్నిధానం బిగ్ క్యాంటీన్ పై సమగ్ర దర్యాప్తు జరిపించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వద్దనైనా ధర్మంగా, నిజాయితీగా నడుచుకోవాలని కందారపు మురళి సూచించారు.

## యువత అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ

**గంగాధర నెల్లూరు మేజర్‌న్యూస్:** యువత మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని పాలసముద్రం ఎస్సై రాజశేఖర్ అన్నారు ఆయన శుక్రవారం నాడు మండలంలోని అరుణోదయ స్కూల్ ఆవరణలో ఆయన విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ యువత విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస కాకూడదని చదువుపై దృష్టి సారిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని తల్లిదండ్రులు బిడ్డల భవిష్యత్తు బాగుండాలని ఎంతో శ్రమిస్తున్నారని వారి శ్రమను విద్యార్థులు దృష్టిలో ఉంచుకొని మంచి అలవాట్లు అలవర్చుకొని బాగా చదువుకొని మంచి స్థాయికి వెళ్తే తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు వస్తుందని అదేవిధంగా మీకు భవిష్యత్తు కూడా బాగుంటుందని ఆయన అన్నారు అదేవిధంగా తల్లిదండ్రులు కూడా పిల్లలపై ప్రత్యేక దృష్టి సాధించాలని సెల్ ఫోన్లు ట్యాబ్లు ఎక్కువ వాడకుండా వాటిలో ఏం చూస్తున్నారు చేస్తున్నారు అని గమనించాలన్నారు తర్వాత మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులుగా సురేంద్ర ఎంపిక

**పలమనేరు, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం అన్నమయ్య జిల్లా రాయచోటి ప్రాంతానికి చెందిన రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులుగా గుండా సురేంద్రను నియమించినట్లు వారు తెలిపారు. ఈ పదవి వచ్చిన శుభసందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులుగా గుండా సురేంద్రకు, రాష్ట్ర ఎస్సీ సెల్ సంయుక్త కార్యదర్శి, పలమనేరు మున్సిపాలిటీ 13వ వార్డ్ కౌన్సిలర్ కేయం.నాగరాజు గుండా సురేంద్రకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు కృతజ్ఞతలు తెలియజేశారు.



## తాగునీటి సమస్యతో ప్రజల కట కట

**క్యాన్ వాటర్‌తో గొంతు తడుపుకుంటున్నాం**

**క్యాన్ వాటర్ రూ.20... నిత్యవసరాలకు కాలువ నీరే గతి**

**పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు**

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రొంపిచర్ల మండలం బండకిందపల్లి గ్రామపంచాయతీ





మట్లోళ్లపల్లిలో త్రాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ గ్రామంలో సుమారు 40 కుటుంబాలు ఉన్నాయి. అయితే ఎగువ వీధిలో నీరు వస్తుందని దిగువ ఉన్న వీధిలో నీరు పూర్తిగా రావడం లేదన్నారు. ఎగువ వీధిలో ఉన్నవారు గేట్ వాల్ ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. ఈ కారణంగా దిగువ వీధికి నీటి సరఫరా కావడం లేదన్నారు. దీనితో త్రాగునీరు పూర్తిగా దొరకడం లేదన్నారు. రూ.20 ఇచ్చి మినరల్ వాటర్ కొనుగోలు చేస్తున్నామని మహిళలు తెలిపారు. బాత్రూంలకు సైతం గ్రామానికి పక్కనున్న కాలువలో గల వర్షపు నీటిని తెచ్చుకుంటున్నామని వాపోయారు. పగలు కూలినాలి చేసుకుని ఇంటికి వస్తే స్నానం చేసుకోవడానికి కూడా నీళ్లు లేక అలాగే పడుకుంటున్నామని తెలిపారు. పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థుల పరిస్థితి ఇంకా ఘోరంగా ఉందన్నారు. కాలవలో నీరు కూడా బాగాలేదని అన్నారు. విధిలేక ఆ నీరు వాడుతున్నామని అన్నారు. మా గోడును అధికారులకుగాని, ప్రజా ప్రతినిధులకుగాని చెప్పిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. త్రాగునీటి సమస్యను పరిష్కరించకపోతే సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు తెలిపారు.

**రెండు రోజులలో సమస్యను పరిష్కరిస్తాం... కార్యదర్శి వెంకటరమణ**

మట్లోళ్లపల్లి త్రాగునీటి సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకుని వెళ్లి రెండు రోజులలో సమస్యను పరిష్కరిస్తాం. దిగువ ఉన్న కొన్ని ఇండ్లకు నీరు పోవడం లేదు. ఇక్కడ పైప్ లైన్ సమస్య కూడా ఉంది. ఈ సమస్య చాలా రోజులు గానే ఉంది. వెంటనే ఈ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

## రాజకీయాల కంటే స్నేహమే మిన్న

**ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** రాజకీయాల్లో పదవులు వస్తుంటాయి, పోతుంటాయి.. కానీ దశాబ్దాల కాలం నాటి స్నేహం మాత్రం శాశ్వతమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నాయుడుపేట పట్టణంలోని మాజీ శాసనసభ్యులు నెలవల సుబ్రహ్మణ్యం నివాసంలో ఆయనను మర్యాదపూర్వం కలిసివారితో భేటీ అయ్యారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆయనకు ఘన స్వాగతం పలికారు.



అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. నెల్లూరు నుంచి రేణిగుంట విమానాశ్రయానికి వెళ్లే మార్గంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రత్యేకంగా నెలవల సుబ్రహ్మణ్యంని కలిశారు. ఇద్దరు సీనియర్ నాయకులు తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, ప్రస్తుత రాజకీయ మరియు వ్యక్తిగత విషయాలపై సుదీర్ఘంగా ముచ్చటించారు. జిల్లా రాజకీయాల్లో ఎంతో కాలం కలిసి పనిచేసిన తమ మధ్య ఉన్న అనుబంధాన్ని ఈ భేటీ మరోసారి గుర్తుచేసింది అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ సులూరుపేట నియోజకవర్గానికి ఎమ్మెల్యే కావడం గర్వకారణంగా ఉందన్నారు. నెలవల సుబ్రహ్మణ్యం తో నాకు దశాబ్దాల కాలం నాటి అనుబంధం ఉందని మా మధ్య ఉన్నది రాజకీయ సంబంధం కాదని అంతకంటే గొప్పదైన స్నేహ బంధం. అది ఎప్పటికీ ఇలాగే కొనసాగుతుందని ఆయన తెలియజేశారు. ప్రస్తుత సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పనితీరును ఆయన కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధికి ఆమె చేస్తున్న కృషి అభినందనీయమని, ప్రజల్లో ఆమె పట్ల మంచి గుర్తింపు ఉందన్నారు. మన బిడ్డ విజయశ్రీకి ప్రతి ఒక్కరూ సహకరిస్తున్నారని, భవిష్యత్తులో కూడా ఆమెకు అండగా ఉండి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన ప్రజలను, కార్యకర్తలను ఆకాంక్షించారు. ఈ భేటీలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేశాలమ్మ ఆలయ చైర్మన్‌గా జగదీష్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలోని ప్రముఖ వేశాలమ్మ ఆలయ దేవస్థానం చైర్మన్ గా కె. జగదీష్ తో పాటు 12 మంది పాలకమండలి సభ్యులను నియమిస్తూ రాష్ట్ర ధార్మిక పరిషత్ కార్యదర్శి కే రామచంద్ర మోహన్ ఉత్తర్వులను శుక్రవారం జారీ చేశారు. చైర్మన్ జగదీష్ తో పాటు ఆలయ పాలకమండలి సభ్యులుగా పి.శ్రీనివాసులు, సి.మధుర మీనాక్షి, సి.వాణి కె,గంగారాణి ఎం, నీలావతి, టి.జయంత్, ఆర్. గురు ప్రసాద్, కే. బాలాజీ, డి. సుకుమార్, ఎం లోకేష్, లను నియమించారు. ఆయనతోపాటు శ్రీనివాసులను ఎక్స్ అఫీషియో మెంబెర్ గా నియమించారు. వీరంతా రెండు సంవత్సరాల పాటు వేశాలమ్మ ఆలయ పాలకమండలి సభ్యులుగా కొనసాగనున్నారు. జగదీష్ గత 15 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో ఉంటూ పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా ఆహర్నిశలు కృషి చేస్తున్నారు. ఆయన 25వ యూనిట్ ఇన్చార్జిగా పనిచేస్తూ, తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నగర ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్నారు.



తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం ఆయన సేవలను గుర్తించి శ్రీ వేషాలమ్మ ఆలయ చైర్మన్ గా నియమించారు. ఈ సందర్భంగా చైర్మన్ కే జగదీష్ మాట్లాడుతూ వేషాలమ్మ ఆలయ భక్తులకు మెరుగైన సేవలు అందించడంతోపాటు , భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు. వేషాలమ్మ అమ్మవారి ఆశీస్సులతో భక్తులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని చెప్పారు. తనకు చైర్మన్‌గా పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, టిడిపి జిల్లా అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, నియోజకవర్గ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మతో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రహ్మణ్యం, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి దాలర్స్ దివాకర్ రెడ్డి లతోపాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులకు చైర్మన్ జగదీష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో వైభవంగా వసంతోత్సవం



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి దేవస్థానంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం వసంతోత్సవం వైభవంగా చేపట్టారు. ఆలయ ఆవరణంలో వసంత మండపంలో స్వామి అమ్మ వార్ల ఉత్సవమూర్తులను, త్రిశూలాన్ని కొలువు తీర్చి ఆలయ ప్రధాన అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో కలశస్థాపన పూజలు శాస్త్రయుక్తంగా నిర్వహించారు. అనంతరం త్రిశూలాన్ని మంగళ వాయిద్యాలనడుమ సూర్య పుష్కరిణి వద్దకు తీసుకు వెళ్లి త్రిశూల స్నానం ఉత్సవాన్ని శాస్త్రోక్తంగా జరిపారు. వసంత మండ పంలో స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు వేద మంత్రో చ్ఛరణలతో వివిధ రకాలు సుగంధద్రవ్యాలతో అభిషేక పూజలు వేదో యుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కొట్టే సాయిప్రసాద్, పాలక మండలి సభ్యులు, దేవస్థానం అధికారులు భక్తులు పాల్గొన్నారు.







# అట్టహాసంగా చంద్రగిరి వైఎస్ఆర్‌సీపీ ఆత్మీయ సమావేశం

**--కష్టపడిన కార్యకర్తలు అందరికీ పార్టీలో పదవులు ఇద్దాం**
**--వ్యక్తిగత విభేదాలకు తావులేకుండా ఎంపిక చేయండి**
**--ప్రతి పంచాయతీ నుంచి 90 మందికి అవకాశం**
**-- చంద్రగిరి సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సూచన**



**చంద్రగిరి, మేజర్ న్యూస్ :** చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ఆత్మీయ సమావేశం అట్టహాసంగా జరిగింది. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ నేతలు, కార్యకర్తలతో సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తగా కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పార్టీలో పదవులు ఇచ్చేలా అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడానికి కార్యకర్తలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కార్యకర్తలే పార్టీకి బలం, ఆ బలానికి సరైన గౌరవం ఇచ్చేలా పార్టీ పదవులు కేటాయించే బృహత్తర కార్యక్రమం చేపట్టామని, అందులో రాష్ట్రం, జిల్లా, మండలం, పంచాయతీ స్థాయి నేతలు భాగస్వాములై కష్టపడిన కార్యకర్తల వివరాలను నమోదు చేయాలన్నారు. ప్రతి పంచాయతీ నుంచి 90 మందికి పార్టీ అనుబంధ కమిటిల్లో అవకాశం కల్పించేలా కేంద్ర కార్యాలయం ఆదేశించిందని, అందుకు తగినట్టుగా పేర్లు వివరాలను



అందించాలన్నారు. నాలుగు రోజుల్లో ఆ కమిటీల ప్రక్రియను పూర్తి చేయాలని, మండల పార్టీ అధ్యక్షులు ఈ నియామకం పట్ల బాధ్యత తీసుకోవాలని సూచించారు. చంద్రగిరి నియోజకవర్గం నుంచి పదివేల మందికి తక్కువ లేకుండా జగనన్న సైన్యంలో వుండాలని, అందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాల్సి ఉందన్నారు.

**చెవిరెడ్డిని ఏమీ చేయలేరు..**

అక్రమ కేసుల్లో 8 నెలల పాటు జైలులో నిర్భందించిన తన తండ్రిని చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎవ్వరు ఏమీ చేయలేరని, ఆయన జైలుకు వెళ్లే రోజు ఎక్కడా భయపడలేదని, తిరిగి వచ్చిన తరువాత రెట్టింపు కసితో ఈ ప్రభుత్వంపై పోరాటం సాగిస్తున్నారని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆయన అడుగుజాడల్లో తాను కూడా కేసులకు భయపడేదిలేదని, నాయకులు, కార్యకర్తలకు ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా వారి వెన్నంటి నిలిచేందుకు సిద్ధంగా వున్నట్లు తెలిపారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, జగనన్న సైన్యంలో చేరడానికి కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. చివరగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులకు నేటికీ ప్రారంభోత్సవాలు చేస్తున్నారే తప్ప కొత్తగా ఒక్క అభివృద్ధి పనిచేసింది లేదని విమర్శించారు. సమావేశంకు వచ్చిన పార్టీ నేతలు అందరితో కలసి ఆత్మీయ విందులో పాలు పంచుకున్నారు. ఈ సమావేశంలో ఆరు మండలాల నుంచి వచ్చిన ప్రజాప్రతినిదులు, నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడిగా డాక్టరేట్ పొందిన వికోట యువకుడు జయచంద్రారెడ్డి

**వి.కోట మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా వికోట మండలం ముదరందొడ్డి పంచాయతీ నడమంత్రం గ్రామానికి చెందిన యువకుడికి ప్రసిద్ధ సంస్థ "గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ" ద్వారా గౌరవ డాక్టరేట్ లభించింది. నడమంత్రంలో నివసిస్తున్న రైతు రామకృష్ణా రెడ్డి కుమారుడైన జయచంద్ర రెడ్డి బెంగళూరులోని జిగాని,ఆనేకల్, చందాపురా లలో అనేక విద్యాసంస్థలలో విద్యార్థులకు విశేష విద్యాసేవలు అందించాడు. ఎం ఎస్సీ , ఎం ఎడ్ , ఎంబీఏ చదివి 22 సంవత్సరాలుగా వివేకానంద కేంద్రీయ విద్యాలయ, నవోదయ విద్యాలయ , బృందావన గ్రూపు విద్యాసంస్థల్లో , బెంగళూరు కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ లలో అద్భుత పనితీరు ప్రదర్శిస్తూ పలువురు మన్ననలు అందుకుంటున్నాడు. ఈ క్రమంలో తాలూకా అన్‌ఎడెడ్ స్కూల్ యూనియన్ వారిచే బెస్ట్ అవుట్స్టాండింగ్ ఫెసిలిటేటర్ (కే ఏ ఎం ఎస్ సంస్థ) అవార్డు ,బెస్ట్ లెక్చరర్, వివేకానంద అకడమిక్ ఎకలెన్స్ అవార్డులను పొందాడు. అమెరికాలోని డాల్వేర్‌లో రిజిస్టర్ కాబడి, భారత యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ వరిచ్చే గుర్తింపు పొంది వేలాదిమందికి సేవా దృక్పథంతో ఉచిత ఆన్లైన్ కోచింగ్ అందిస్తున్న గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ సమాజంలో అన్ని




రంగాల్లో విశిస్తేవలు చేస్తున్న వారికి గౌరవ డాక్టరేట్ తో సత్కరించడం అనేక సంవత్సరాలుగా జరుగుతోంది. ఈ క్రమంలో చెన్నై మైలాపూర్లోని భారతీయ విద్యాభవన్ లో ఆదివారం జరిగిన డాక్టరేట్ ప్రదానోత్సవ కార్యక్రమంలో జయచంద్ర రెడ్డికి డాక్టరేట్ల ప్రధానోత్సవ కార్యక్రమంలో విద్యా విభాగంలో డగాక్టరేట్ లభించింది. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ ఫౌండర్ మాన్యుయెల్ , వైస్ ఛాన్సలర్ వెంకటేశన్, ఐఏఎస్ -తమిళనాడు మాజీ ప్రిన్సిపాల్ సెక్రటరీ సంపత్ కుమార్ , కడప జిల్లా మెజిస్ట్రేట్ పసుపులేటి శంకర్ , మిసెస్ ఇండియా- ఫిట్నెస్ కోచ్ జయమహేష్ , చెన్నై సిటీ పోలీస్ కమీషనర్ రజని, మాయన్నార్ దేశ కౌన్సిల్ సభ్యులు రంగనాథన్, అంతర్జాతీయ న్యాయ నిపుణుడు శ్రీనివాస రావు , చెన్నై క్రైమ్ ఏఎస్పీ తంగరాజన్ , భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జాతీయ కమిషనర్ సుకుమార్ , కలకత్తా కి చెందిన సుభాష్ సాహా, కర్ణాటకకు చెందిన డా. రామచంద్ర, తెలంగాణకు చెందిన వరుసగా ఆరుసార్లు ఎంఎల్ఏ తదితరులు పాల్గొన్నారు. దేశంలోని అనేక రంగాల్లో సేవలు చేసిన వందలాది మందికి డాక్టరేట్లు ప్రదానం చేసి సేవా యొక్క పరమార్ధాన్ని తెలియజేశారు.

## మెకానిక్ కార్మికులకు
# ఆరోగ్య భీమా బాండ్లు పంపిణీ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శ్రీబాలాజీ టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెకానిక్ కార్మికులకు బీపీసీఎల ద్వారా శుక్రవారం ప్రతి సభ్యుడికి రూ.2 లక్షలు ఆరోగ్య భీమా బాండ్లను పంపిణీ చేశారు. యూత్ హాస్టల్లో శుక్రవారం చేపట్టిన నెలవారీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్టీవో మురళీ మోహన్, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్ హాజరై కార్మికులకు ఆరోగ్య భీమా బాండ్లు అందజేశారు. శ్రీ బాలాజీ టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ నాలుగు వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో భారీ కేకులు కట్ చేసి పంచిపెట్టారు. నరసింహ యాదవ్ మాట్లాడుతూ మెకానిక్ అసోసియేషన్ సభ్యులకు సొంతంగా కమిటీ హాలు కావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారన్నారు. దీనిపై ఈనెల 22వ తేదీన ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి కమిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురళీమోహన్ మాట్లాడుతూ మెకానిక్ కు లైసెన్స్ లు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రక్తదాన శిభిరం ఏర్పాటు చేసి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మీడియా కోర్డినేటర్ శ్రీధర్ వర్మ, అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్, కార్యదర్శి హరిప్రసాద్ ఉపాధ్యక్షుడు చందు, కోశాధికారి షఫీ, సహాయ కార్యదర్శి ఆనంద్, మదు, జాకీర్, మునిరెడి, గోపి, విశ్వనాథ్, సభ్యులు పాల్గొన్నారు.



# వ్యక్తిగత విమర్శలకు దిగవద్దు

– అధికారం ఎవరికి శాశ్వతం కాదు
వై.యస్.ఆర్.సిపి రాష్ట్ర కార్యదర్శి
పి.యన్ నాగరాజు

**వి.కోట మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా వి.కోట ఉత్తరంధ్ర రాజకీయాలని శాసించే శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ రాజకీయ చరిత్ర, అనుభవం తెలుసుకోకుండా సీనియర్ నేతపై జబర్దస్త్ కామెడీయన్ వికృత వీడియో..రాజకీయంగా విమర్శలు చేయడం సహజం..ఆయన గొంతును,ఆయన్ను అవమానిస్తూ తెలుగుదేశం పార్టీ మద్దత్తు ఉందని బరితెగింపుతో..హద్దులు దాటి ప్రవర్తించడం ఎంతవరకు సబబు?? కిరాక్ ఆర్పీ గతంలో కూడా నా ప్రతి అడుగు వెనుక మా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉన్నాడని ఆర్థికంగా ఆయన చూసుకుంటాడు చెప్పిన సంగతి విదితమే..వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మీరు మొహమాటస్తులు,దాన గుణం కలిగిన వ్యక్తి..గతంలో కాంగ్రెస్ కంచుకోట ప్రస్తుతం వైయస్ ఆర్ సీపీ కంచుకోటలో మీరు మంచి మెజారిటీతో గెలిచారు అంటే 100% మీ వ్యక్తిగత ఇమేజ్.. రాజకీయ విమర్శలు సహజం కానీ మేము మీకు ఒక్కటే విన్నవిస్తున్నాము మీరు ఇటువంటి యాప్ గ్రేడ్ అల్లులని మీరు దగ్గరకి తీసి ప్రోత్సహించే కొద్ది మీకు ఉన్న మంచి పేరుపై నీలిమబ్బులు కమ్మడం ఖాయం..అధికారం ఎవరికీ శాశ్వతం కాదు కానీ పగ అనేది ఎప్పటికి శాశ్వతం...రేపటి రోజున జరిగే ఎన్నికల్లో ఇప్పటికే ఆత్మకూరు,ఉదయగిరి, కావలి,కందుకూరు నియోజకవర్గాలలో ఓటమి తథ్యం అనేది మీకు తెలిసిన విషయమే..ఈ తరుణంలో మీరు ఎంపీగా గెలిచేది కష్టమే..రేపటి రోజున అధికారం మారిన తరుణంలో కిరాక్ ఆర్పీ అనేవాడిని వైయస్ ఆర్ సీపీ సోషల్ మీడియా ట్రోల్స్ చేసిన తుడుచుకుని పోతాడు..కానీ అదే సోషల్ మీడియా మీపై కూడా ఇదే రకంగా దాడి చేస్తే మీరు సహించగలరా?? మీపై గౌరవం నిలుపుకునే విధంగా మీ పెట్స్ ని అదుపులో ఉంచుకోవాలని ఒక వై.యస్.ఆర్.సిపి రాష్ట్ర కార్యదర్శిగా అభ్యర్థిస్తున్నాను..2024 ఎన్నికల సమయంలో వేమిరెడ్డి వ్యక్తిగత జీవితం పై శ్రీరెడ్డి అనే ఒక మహిళ అసభ్యపదజాలంతో వీడియో చేస్తే ఆ వీడియో తీసే వరకూ వైయస్ ఆర్ సీపీ సోషల్ మీడియా వందల సంఖ్యలో కామెంట్స్ పెట్టారు రాజకీయంలో వ్యక్తిగత జీవితాలపై కామెంట్స్ వద్దు అని అది మా సభ్యత..

